కరీంనగర్ వార్త

శనివారం 31, డిసెంబర్ 2022 16 పేజీలు

## మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ జి.రవి



2లో...

# పత్తిధర పతనం

**ఆందోళనలో రైతులు ఇళ్లలోనే నిల్వ**

**క్వింటా పత్తికి రూ. 10 వేలు ఇవ్వాలంటున్న రైతన్న**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త

ఎండనకా, వాననకా ఆరుగాలం కష్టించి రైతులు పత్తి సాగు చేశారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఆశించిన దిగుబడి సాధించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. అదునులో పత్తి సాగు చేశారు. ముందుగా పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో ఆశించిన దిగుబడి రావడంతో పాటు మంచి ధర పలుకుతుందని ఆశించారు. అధిక వర్షాలకు పత్తి దిగుబడి తగ్గి ప్రస్తుతం ధర కూడా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. అనుకున్న ధర వస్తుందని ఇళ్లల్లో పత్తిని నిల్వ చేశారు. మంచి ధర పలకగానే మార్కెట్‌కు తరలించి లాభాలు గడించవచ్చని ఆశించిన పత్తి రైతులకు నిరాశే ఎదురైంది. ఈ ఏడాది జూన్, జూలై మాసాల్లో పత్తి సాగు చేశారు. ఎక్కువగా ఆయకట్టు లేని గ్రామాల్లో పత్తి సాగుకు శ్రీకారం చుట్టారు. చెరువులు, బోర్లు, బావుల కింద రైతులు అదునులో పత్తి సాగు చేసి వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు.

2లో..





2లో..

**రామగుండంను వెంటాడుతున్న**

# ఆర్ఎఫ్‌సిఎల్

**- చెదరని ముద్రగా బాధితుల సమస్య - గోదావరిఖని 2022 ఫ్లాష్ బ్యాక్**

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియా తీవ్ర కలకం తెచ్చి పెట్టింది. వందలాది మంది నిరుద్యోగుల కంట తడి పెట్టించింది. ఇద్దరు నిండు ప్రాణాలు కొల్పోయారు. మరో ఇద్దరు జీవచ్ఛవాలుగా బకతలేక బతుకుతున్నారు. అయితే ఇప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఒకనాడు ఉద్యమాలకు పురిటిగడ్డ మన గోదావరిఖని కోల్ బెల్ట్ ఏరియా. ఇక్కడ అనేక ఉద్యమాలు పుట్టాయి. వందలాది మంది ఉద్యమకారులు అసువులు బాశారు. నూతన ఆలోచనలు ఇక్కడ అవతరించాయి. ఒకానొక దశలో సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలో పోటీ ప్రభుత్వం నడిచింది.

**నెలాఖరులోగా పాఠశాలల్లో చేపట్టిన**

# పనులు పూర్తి చేయాలి

**- ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమంలో మొదటి విడత ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన సివిల్ వర్క్ పనులను జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో కోనరావుపేట, వేములవాడ రూరల్, బోయినపల్లి మండలాలలో మన ఊరు మనబడి కార్యక్రమం సివిల్ పనుల పురోగతిపై విద్యాశాఖ, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీక్ష నిర్వహించారు.

2లో..

**మండలంలో**

# జోరుగా బెల్టు షాపులు



**- మామూళ్ల మత్తులో సంబంధిత శాఖ**

**- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న వైనం**

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** మండలంలో బెల్టుషాపుల దందా జోరుగా సాగుతోంది. మండలంలో మద్యం లైసెన్స్ కలిగిన షాపులు మండల కేంద్రంతో పాటు వర్షకొండ, వేములకుర్తి గ్రామాల్లో ఉండగా అనాధికరంగా మండలంలోని ప్రతి గ్రామంలో బెల్టుషాపులు విచ్చలవిడిగా వెలిశాయి.

2లో...

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**- కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా సిసి కెమెరాలతో నిఘా**

**- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు**

**- సిపి సత్యనారాయణ**

**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరు ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని,కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ తెలిపారు.నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు,నూతన సంవత్సర వేడుకల నిబంధనల గురించి తెలియజేస్తు శుక్రవారం ఆయన ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు.

16 లో..

# పత్తి ధర పతనం

(మొదటి పేజీ తరువాయి..)

ఒక్కొక్క ఎకరాకు రూ. 25 - 30 వేలు పెట్టుబడితో సకాలంలో పత్తి సాగు చేశారు. జూలై, ఆగస్టు మాసాల్లో కొంత మేరకు పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో దిగుబడి సాధించవచ్చని రైతులు భావించారు. సెప్టెంబర్ మాసంలో అధ్కి వర్షాలు రావడంతో పత్తి చెట్టు మీదనే కొంత మేరకు మురిగిపోయింది. అంతే కాకుండా పత్తి నల్లబడింది. దీంతో ఆశించిన దిగుబడి రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయింది. ఎకరానికి 8 నుండి 10 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని ముందుగా రైతులు భావించారు. కేవలం ఎకరానికి ఐదు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో 4 కి ్వంటాళ్ల దిగుబడికే పరిమితమైంది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఒక్కసారిగా ధర పడిపోయింది. దీంతో రైతులు పాలుపోని పరిస్థితిలో ఉండిపోయారు. క్వింటాకు రూ. 10 వేలు పైచిలుకు ధర పలుకుతుందని ఆశించగా ప్రస్తుతం రూ. 7000-7500 వరకు మాత్రమే ధర ఉంది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు అంటున్నారు. అందుబాటులో ఉన్న మార్కెట్‌కు పత్తిని అమ్మేందుకు తరలిస్తున్నారు. మార్కెట్ సౌకర్యం లేని రైతులు మధ్య దళారీలను ఆశ్రయించి మరింత నష్టపోతున్నారు. ఇదిలా ఉండగా పత్తి ఏరేందుకు కూలీల ఖర్చు కూడా పెరిగిపోయింది. ఒక్కొక్క కూలీకి రోజుకు రూ. 250 నుండి 300 చెల్లిస్తున్నారు. వేరే గ్రామాల నుండి కూలీలను రప్పించుకుని అదనంగా రూ. 50-100 చెల్లించి పత్తి ఏరించాల్సిన పరిస్థితి నెలకొంది. కిలోల చొప్పున అయితే కిలోకు రూ. 15 నుండి 20 చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో కూలీల ఖర్చు కూడా అధికమై రైతుల పెట్టుబడి మరింత పెరిగింది. కౌలుకు తీసుకున్న రైతుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. అప్పుల ఊబిలో కూరుకుపోయామని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఇళ్లల్లో నిల్వ ఉంచిన పత్తిని వచ్చిన రేటుకు రైతులు మార్కెట్‌కు తరలించి అమ్ముతున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని పలువురు పత్తి రైతులు కోరుతున్నారు. లేని పక్షంలో అప్పుల ఊబిలో కూరుకోక తప్పదంటున్నారు.

# రామగుండంను వెంటాడుతున్న ఆర్ఎఫ్‌సిఎల్

మొదటి పేజీ తరువాయి...

ఆ అజ్ఞాత సంస్థలు పుట్టిన కాడనే కాలక్రమేణా అంతరించాయి. అయినా ఆ నీడలు అడుగుజాడలు ఇక్కడ ప్రజల్లో ప్రజ్వరిల్లుతుంది. ఇక్కడ వెలసిన ఒక కర్మాగారంలో కొంత మంది మాయ మాటలు నమ్మిన కొందరు యువకులు పీకల లోతు కష్టాలలో మునిగిపోయారు. ఉద్యోగం వస్తుంది అంటే మనసు కాదు అని చెప్పిన అంతరాత్మను కూడా కాదని ముందుకు సాగారు. నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తూ దిక్కులు చూస్తున్నారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ సంస్థలో జరిగిన కాంట్రాక్టు కార్మికుల కోసం జరిగిన యువకులను ఎంపిక చేయడంలో మోసం జరిగింది. నమ్మిన వారే ద్రోహం చేశారని గుర్తించే సరికి అంతా అయిపోయింది. తెల్లవారి పోయింది. ఇల్లు, వాకిలి, గొడ్డు, గోదా ఇలా చెప్పాలంటే భార్య మీద పుస్తెల తాడు కాడి నుంచి అన్ని అమ్మి దళారుల చేతిలో పెట్టామని మదన పడుతున్నారు. ఇలా ఒక్క కాదు ఇద్దరు కాదు



వందలా మంది యువకులు ఇంకా పెండ్లి కావాల్సిన నవ యువకులు, అంతా చిన్న చిన్న పిల్లలతో ఉన్న వారు, తల్లిదండ్రులకు ముఖం చూపలేకపోతున్నట్టున్నారు. వందలాది మందిని నమ్మించి లక్షల రూపాయల చొప్పన కోట్లాది రూపాయలు దిగమింగారు. ఏమిటంటే ఇప్పుడు అప్పుడు అని దాట వేస్తున్నారు. ఉద్యోగం వచ్చాక అన్ని సర్దుబాటు అవుతాయి అనే నమ్మకం ఇంత దూరంలో నిలిపింది. ఇక ఇక్కడే రేపు, మాపు అని ఇక్కడి నాయకులు వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారు. ఇదే 2022 డిసెంబర్ 31 ఆఖరి చర్చ అనుకుంటున్నాము కాలమే నిర్ణయించాలి. భవిష్యత్‌లో ఏమి జరుగుతుందో అని క్షణ క్షణం అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నాము. ఏది ఏమైనా శాంతి యుతంగా పరిష్కారం జరగాలని కోరుకుంటున్నాము. ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు అందరూ సహకరించాలని ఆశావాదులుగా ఎదురు చూస్తున్నారు.

# మండలంలో జోరుగా బెల్టు షాపులు

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి వద్ద ఆరు మద్యం బాటిళ్ళు మాత్రమే ఉండవచ్చన్న నిబంధన ఉండగా అంతకంటే ఎక్కువ ఉంటే అక్రమ మద్యంగా గుర్తిస్తారు. కానీ ఇక్కడ తమకు నిబంధనలు ఏమి వర్తించవు అన్నట్లుగా బెల్టుషాపుల నిర్వహకులు రెచ్చిపోతున్నారు. వైన్ షాపు నిర్వహకులు బెల్టుషాపులకు యథేచ్ఛగా మద్యం విక్రయిస్తున్న కూడా ఎక్సైజ్ ఆధికారులు మామూళ్ళ మత్తులో చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన బెల్టుషాపుల నిర్వహకులు ఒక్కో క్వార్టర్ పై 10రూ. నుంచి ఫుల్ బాటిల్‌పూ రూ.40వరకు ఖరీదైన మద్యం బాటిల్‌కు రూ.100 అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కొన్ని చోట్ల ఫుల్ బాటిల్ మూతలు లాగేసి కల్తీ మద్యం కలిపి యధావిధిగా ప్యాక్ చేసి మద్యం అమ్ముతున్నట్లు సమాచారం. కానీ ఎక్సైజ్ అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. ఏదైనా ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా వెళ్ళి తనిఖీలు చేపట్టి కొంత మద్యం






సీజ్ చేసి తహసీల్దార్ ముందు బైండోవర్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. కానీ బైండోవర్ అయిన మద్యం దుకాణాలు ఎప్పటిలాగానే యధావిధిగా విక్రయాలను జరుపుతుండడంతో అధికారులే ప్రోత్సాహిస్తున్నారానే విమర్శలు ఉన్నాయి. నాటుసారా బట్టిలపై దాడులు నిర్వహించి బైండోవర్ అయి కూడా మళ్ళీ నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్నారాని వారిని ఆరెస్ట్ చేసి జైలుకు పంపడం లేదా జరిమానా వసూలు చేయడం చేస్తున్న సంబంధిత శాఖ అధికారులకు బెల్టుషాపులు కనిపించకపోవడం వెనుక అంతర్యం ఏమిటనేది బహిరంగ రహస్యం. ఇరవై నాలుగు గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో మద్యానికి బానిసైన కొందరు వారి పనులను మానుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు మత్తులోనే ఉండి వారి కుటుంబాలను రోడ్డు పాలు చేసుకుంటున్నారు. బెల్టుషాపుల నిర్వహకులు నెలనెల సంబంధితా ఆధికారులకు మామూళ్ళు ముట్టజెప్పడంతో అక్రమ మద్యం విక్రయాలను పట్టించుకునే నాథులు కరువయ్యారు. సిండికేట్ దందాను అడ్డుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి వారికే సహకరిస్తున్నారు. ఇకనైనా బెల్టుషాపులను సంబంధితా శాఖ ఉన్నతాధికారులు నిలువరిస్తారా లేక మీకేంత, మాకెంత అని నెల నెల లెక్కలేసుకుంటూ చూసి చూడనట్టుగా ఉంటారా అని వేచి చూడాల్సిందే.

# నెలాఖరులోగా పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...



కోనరావుపేట, వేములవాడ రూరల్, బోయినపల్లి మండలాలల్లోని మొత్తం 39 ప్రభుత్వ పాఠశాలల్లో సివిల్ వర్క్ పనులను చేపట్టామని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. స్కూల్ వారిగా పనుల పురోగతిని పనుల ప్రారంబానికి ముందు, తరువాత ఫోటోలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మూడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను సంక్రాంతిలోగా పూర్తి చేయలన్నారు. మోడల్ స్కూల్లో పెండింగ్ పనులను జనవరి 5వ తేదిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ పెర్కోన్నారు. అన్ని పనులు పూర్తయ్యాకా పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని జనవరి తరువాత ఒక్క సివిల్ పని కూడ పెండింగ్ ఉండొద్దని చెప్పారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా విద్యాదికారి రాదాకిషన్, జడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, సంబందిత ఎంపిడిఓలు, ఎంపిఓలు, విద్యా శాఖ అధికారులు, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులున్నారు.

**దళిత బందు యూనిట్ల గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలి:** కోనరావుపేట, వేములవాడ రూరల్, బోయినపల్లి మండలాల్లో దళిత బందు యూనిట్ల గ్రౌండింగ్ సాద్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మూడు మండలాల్లో దళిత బందు పథకం యూనిట్ల గ్రౌండింగ్, పురోగతిలపై జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్సీ కార్పోరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు వినోద్ కుమార్‌తో సంబందిత మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల సాదికారత కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం అన్నారు. ఇంకా ప్రారంబం కానీ, అసంపూర్తిగా ఉన్న యూనిట్లను త్వరగా గ్రౌండింగ్ అయ్యేలా చూడలన్నారు. పూర్తి స్థాయిలో యూనిట్‌లు గ్రౌండింగ్ అయి ఇంకా లబ్దిదారులకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటే వెంటనే సిఫారసు చేయాలని సంబందిత నిధులను వెంటనే లబ్దిదారులకు విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు మంజూరు చేసిన యూనిట్ల పనులు పూర్తయ్యాక మాత్రమే యుటిలైజేషన్ సర్టిపికేట్లను సమర్పించాలన్నారు.

# మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.రవి అధ్యక్షతన మొత్తంగా 11 మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు.వారి దగ్గర బందువులను పూర్తి వివరాలు,మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి మరణానికి సంబంధించి వైద్యులు,వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా ఉందా అని,ఆ మరణించిన వ్యక్తి యొక్క గత ఆరోగ్య చరిత్రను,వైద్యం అందించిన ఆసుపత్రి రికార్డులను పరీక్షించారు.దూర ప్రాంతాలను వచ్చే పేదవారికి సరైన వసతులు కల్పించి చికిత్స అందించాలని సూచించారు.ప్రతి మాతృ మరణాలని విశ్లేషించాలని అధికారులకు సూచించారు.మరణానికి గల కారణాలను తెలుసుకొని భవిష్యత్తులో మాతృ మరణాలను తగ్గించాలని,మళ్లీ జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్,జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సమియోద్దిన్,డాక్టర్ ఎ.శ్రీనివాస్,డాక్టర్ జైపాల్ రెడ్డి,జిల్లా ఆసుపత్రి వైద్యులు సుధీర్,డాక్టర్ సాయిసుధా,డాక్టర్ భీమేష్,జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా అదికారి స్వామి,సూపర్వైజర్లు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ బకెట్ బిర్యానీ సెంటర్ ప్రారంభం

కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:



ప్రజలకు నాణ్యమైన,రుచికరమైన భోజనాలను అందిచాలనే ఉద్దేశ్యంతో కరీంనగర్‌లో గ్రీన్ బకెట్ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించినట్లు నిర్వహకులు నలమాసు వంశీకృష్ణ,గంప కైలాసం,రామకృష్ణలు తెలిపారు.శుక్రవారం నగరంలోని మంకమ్మతోటలో గ్రీన్ బకెట్ బిర్యానీ సెంటర్ ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర సివిల్ సప్లయిస్ చైర్మన్ రవీందర్ సింగ్,నగర మేయర్ సునీల్ రావు,నగరపాలక సంస్థ వైస్ చైర్మన్ చల్ల స్వరూప రాణి హరిశంకర్,కార్పోరేటర్ జితేందర్ లు ముఖ్య అతిథులగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారిని గ్రీన్ బకెట్ నిర్వహకులు సత్కరించారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని భాయమ్మపల్లి గ్రామంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కావేటి రాజు యాదవ్ మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు పథకం ప్రవేశపెట్టి సిఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. బాయమ్మపల్లి గ్రామంలో రైతులతో కలిసి పొలాల మధ్యలో 10వ విడత డబ్బులు జమ చేస్తున్నందున రైతుల మధ్య కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రైతాంగానికి ఏడాదికి రెండు సార్లు 5వేల చొప్పున 10వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తున్న సిఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు. 24 గంటల కరెంటు, రైతు భీమా ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, సర్పంచ్ తెలుసూరి కొమురయ్య యాదవ్, రైతు బంధు సమితి సభ్యులు రైతులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, గాలి రాజు, మద్దూర్ కుమార్, కుక్కల కుమార్, కొమురయ్య, బాలు, శ్రీను, అశోక్, మల్లయ్య, కొమురయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

వీణవంక, ప్రభాత వార్త:



పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వీణవంక మండల సమన్వయకర్తలు వన్నె రాహమల్లయ్య, కల్వల రామచందర్‌లు అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. దీనికి మండల సమన్వయ కర్తలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... జనవరి 5లోపు గ్రామ కమీటీలు ప్రకటిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి కార్యకర్త సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మనమంతా కలిసి కట్టుగా పనిచేస్తూ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక అధ్యక్షులు హుస్సేన్, నేతలు రాజిరెడ్డి, జయపాల్ రెడ్డి, మధుకర్ రెడ్డి, కొమురయ్య, సంపత్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో యువత మరింత రాణించాలి

- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



క్రీడల్లో గ్రామీణ ప్రాంత యవకులు మరింత రాణించాలని అదేవిధంగా విద్యతో పాటు క్రీడలపైన విద్యార్థులు ఆసక్తి చూపాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బోయినిపేట ప్రీమియర్ లీగ్ (బిపిఎల్) టోర్నమెంటు విజేతలకు ఆయన బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు పట్టుదల నైపుణ్యం ఎక్కువగా ఉంటుందన్నారు. మంథని ప్రాంతంలో సరైన క్రీడా సౌకర్యాలు లేకపోవటంతో యువకులు క్రీడల్లో రాణించలేకపోతున్నారని ఆయన అన్నారు. అనసూయమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంటులో విజేతగా నిలిచిని సై లెవన్ జట్టుకు రూ.12వేల నగదు బహుమతితో పాటు షీల్డులను అందించటా రన్నర్ జట్టు శివాజీ లెవన్ జట్టుకు రూ.8వేల నగదుతో పాటు షీల్డులను ట్రస్టు చైర్మన్ సునీల్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతరవేన క్రాంతికుమార్, ఎడ్ల సదాశివ్, భోగోజు శ్రీనివాస్, కాసర్ల సూర్య, ఎడ్ల సాగర్, కోరబోయిన మల్లికార్జున్, సబ్బని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన పడిపూజ కార్యక్రమం భక్తుల భజనల నడుమ వైభవంగా నిర్వహించారు. మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన శీలం జనార్దన్‌రెడ్డి-స్వరూప దంపతులు నిర్వహించిన ఈ శ్రీ అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్దలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత జనార్దన్‌రెడ్డి దంపతులచే వేదపండితులు దేవాలయంలోని శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్యస్వామి, శంకరుడు, సరస్వతి, భక హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప ్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పడిపూజ కార్య క్రమంలో మంథని మున్సి పల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, బిజెపి రా ష్ట్ర నాయ కుడు చందుపట్ల సునీల్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనగా శీలం జనార్దన్‌రెడ్డి దంపతులు అథితులను ఘ నంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ గురుస్వాములు ఒడ్నాల శ్రీనివాస్, భద్రయ్య, ఎంఎస్‌రెడ్డి, ఐలయ్యతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మహానీయుల జీవిత చరిత్ర మనకు మార్గదర్శకం కావాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

భవిష్యత్తు తరాల వారి కోసం త్యాగాలు చేసిన మహా నీయుల జీవిత చరిత్ర మనకు మార్గదర్శకం కావాలని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎక్లాస్‌పూర్ ఉన్నత పాఠశా



లలో సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకుని పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలను ఆమ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతి విద్యార్థి మహానీయుల చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థుల్లో ప్రతిభా నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకవచ్చేలా పుట్టలింగమ్మ ట్రస్టు ద్వార నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపాలన్నారు. ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు మాసిరెడ్డి జనార్దన్, మహేందర్, తగరం శంకర్ లాల్, సమ్మయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



### ధిక్కార నేరం కింద ముగ్గురుకిజరిమానా

రామగిరి,డిసెంబర్30,ప్రభాతవార్త

మండల తహసీల్దార్ బైండోవర్ నిబంధనలు ధిక్కారణ కింది ముగ్గరి వ్యక్తులకు తహసీల్దార్ చల్లా రాంమోహన్ రూ.60వేల రూపాయలు జరిమానాకుఆదేశించినట్లు రామగిరి పోలీస్‌స్టేషన్ ఎస్సై కటికే రవిప్రసాద్ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన నామని రాకేష్, తొంటి వేణులు అదే విధంగా నవాబ్‌పేట్ గ్రామంకు చెందిన ఊర శంకర్‌లను గతంలోనే పలు నేరాల్లో రామగిరి మండల తహసీల్దార్ రాంమోహన్ ముందు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మరోమారు నేరం చెయ్యకుండా రూ.1లక్ష జరిమానా కూడా విధించడం జరిగిందన్నారు. అయినప్పట్టికీ బైండోవర్ నిబంధనలు ధిక్కరించి ధిక్కార నేరం చేసినందుకు రామగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు జరిగిందన్నారు. ఈక్రమంలో తహసీల్దార్ ముందు మరోమారు బైండోవర్ చేయడంతో ఈముగ్గరి వద్దను నుంచి రూ.60వేల రూపాయల జప్తుకు ఆదేశించడం జరిగిందని ఎస్సై తెలిపారు. అదే విధంగా ఎవరైనా పదేపదే నేరాలు చేసినట్లైతే వారిని పట్టుకొని కేసులు నమోదు చేయడంతో పాటు బైండోవర్ చేసి జరిమాన విధించడం జరుగుతుందని రామగిరి పోలీస్‌స్టేషన్ ఎస్సై కటికే రవిప్రసాద్ హెచ్చారించారు.

## వాణి సెకండరీ పాఠశాల్లో నెట్‌బాల్ పోటీలు

రామగిరి,డిసెంబర్30,ప్రభాతవార్త

మండలంలోని సెంటీనరీకాలనీలో గల వాణి సెకండరీ ప్రైయివేట్ పాఠశాల ఆవరణలో నేడు శనివారం ఉమ్మడి జిల్లాలోని క్రీడాకారులకు నెట్‌బాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, సెక్రటరీ బుద్దల తిరుపతిలు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే నేడు సెంటీనరీకాలనీలో గల వాణి సెకండరీ పాఠశాల ఆవరణలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న నెట్‌బాల్ క్రీడాకారులకు నెట్‌బాల్ పోటీలను నిర్వహించడంకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. అయితే ఈపోటీల్లో ఎంపికైన వారికి రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గోనడంకు అవకాశం ఉంటుందనిఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, సెక్రటరీ బుద్దల తిరుపతిలు తెలిపారు. ఆసక్తి ఉన్న ఉమ్మడి జిల్లాలోని క్రీడాకారులు ఆధార్‌కార్డుతో పాటు స్టడి సర్టిఫికేట్‌తో హాజరు కావాలని ప్రకటనలో కోరారు. ఎవైన సదేహాలుంటే 9908960043 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

## దేశంలో అందరికి సమానమైన విద్య అందించాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తిమ్మాపూర్ మండలం కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ జిల్లా కమిటి సభ్యులు ఉప్పునూటి మనోజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటి సభ్యులు ఉప్పునూటి మనోజ్ మాట్లాడుతూ.... భారత విద్యార్థి ఫెడరేషఫన్ ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించి 53 సంవత్సరాలు అవుతున్న నిరంతరం దేశంలో అందరికి సమానమైన విద్య అందించాలని, కులమత బేధాలు లేకుండా శాస్త్రీయమైన విద్య కామన్ విద్యా విధానం అందించాలని, నిరంతరం దేశ వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. విద్యా వ్యతిరేక విధానాలు తీసుకువచ్చిన ముందు కొట్లాడే సంఘం ఎస్ఎఫ్ఐ నూతన విద్యావిధానం 2020 తీసుకురావడం వలన గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉంటుందని, కావున ఆ విద్యా విధానాన్ని రద్దు చేయాలని దేశంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని అదే విధంగా ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ సకాలంలో విడుదల చేయాలని, సమయానుకూలంగా ఆర్టీసి బస్సులు నడపాలని, ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్ లు అందించాలని అన్నారు. భగత్‌సింగ్, చేగువేరా, అంబేద్కర్, జ్యోతిరావు పూలే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విద్యారంగ సమస్యలపై విద్య హక్కులపై ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధీర్, సిద్ధు, సంజీవ్, సంతోష్, ముక్తవీర్, సాయి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులోకి వస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి భూకబ్జాలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అవినీతి బాగోతం రోజుకొకటి బయటకు వస్తుంది. మున్సిపాలిటీలో నియంతల వ్యవహరిస్తూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆయనపై మీడియాలో వస్తున్న కథనాలకు స్పందించిన పట్టణ ప్రజలు తమకు జరిగిన అన్యాయాన్ని మీడియాకు తెలుపుతూ న్యాయంచేయాలని ప్రాధేయపడుతున్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పిట్టల బిక్షపతి అనే వ్యక్తి అతనికి జరిగిన అన్యాయం గురించి మీడియాకు ఆధారాలు చూపించాడు. కొత్తపల్లిలో పిట్టలవాడకు చెందిన పిట్టల బిక్షపతికి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలోని సర్వే నెంబర్ 447/బి లో 10 గుంటల వ్యవసాయ భూమిని ఏబూసి వెంకటేష్ వద్ద మేము ఖరీదు చేసి నెంబర్ 2185/2008లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని బిక్షపతి తెలిపారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ద్వారా నేను జమ్మికుంట తహశీల్దార్ ఆఫీస్‌లో నా పేరునా పహాణీలో, అలాగే వన్ బిలో జమబంధీ చేసుకుని అందులో కాస్తు చేసుకుంటున్నానని ఆయన అన్నారు. భూమిపై నాకు రైతుబంధు పథకం ద్వారా డబ్బులు కూడా వస్తున్నాయని బిక్షపతి తన ఆధారాలు మీడియాకు చూపించారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకం కూడా నాపేరు పైనే ఉందని ఆయన అన్నారు. ఈ విషయంపై పలుమార్లు అతన్ని సంప్రదించగా పొరపాటున నా పేరు మీద పేరు మార్పిడి అయిందని, మీది మీకు చేయిస్తానని చెప్పి మాయమాటలతో ఇన్ని రోజులు మమ్మల్నీ మోసం చేశాడని చివరకు గట్టిగా అడిగితే మీరేం చేసుకుంటారో చేసుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ మాపై దురుసుగా ప్రవర్తిస్తున్నాడని పిట్టల బిక్షపతి తన ఆవేదనను తెలిపాడు. కొసమెరుపు ఏమిటంటే ఈ పది గుంటల భూమిపై జమ్మికుంట ఐసిఐసిఐ బ్యాంక్‌లో లోను కూడా తీసుకున్నామని అన్నారు. అధికారులను అడ్డం పెట్టుకుని ఆయన చేస్తున్న దౌర్జన్యాలు అంతయింత కాదు అని వారు ఆవేదన చెందారు. నాకు ఇక్కడ న్యాయం జరగకపోతే ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ మంత్రి కేటిఆర్‌ను కలిసి తమ ఆవేదన తెలుపుతామని మాకు న్యాయం జరిగేంత వరకు మాపోరాటం ఆగదని బాధితులు తెలిపారు.

### విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడంటూ

# ఉపాధ్యాయుడిపై ఫిర్యాధు

**ఫిర్యాధును స్వయంగా హెడ్‌మాస్టర్‌కు రాసి ఇచ్చిన స్కూల్ బాలికలు**

**చిగురుమామిడి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**చిగురుమామిడి, ప్రభాతవార్త**
చిగురు మామిడి మండలంలోని ఓ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు గత కొద్ది రోజుల నుండి ఆదే పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన వలన మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ వ్రాత పూర్వకంగా ఆ పాఠశాల హెడ్‌మాస్టర్‌కు రెండు రోజుల కిందట ఫిర్యాధు చేసినట్లు, సదరు ఫిర్యాధును జిల్లా విద్యాధికారికి కూడా పంపాలని విద్యార్థులు హెడ్‌మాస్టర్‌కు ఇచ్చిన ఫిర్యాధులో పేర్కొన్నట్లు తెలిసింది. గత 14 నవంబర్ సందర్భంగా బాలికలతో అసభ్యంగా, పుట్టిన రోజు సాకులతో అమ్మాయిలను మీద కూర్చోబెట్టుకోవడం, మీద చేయివేయడం, చెంపలు గిల్లడం, చున్నీలు లాగడం వంటి వికృత చేష్టలతో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు హింసిస్తున్నాడంటూ ఫిర్యాధులో పేర్కొన్నట్లు సమాచారం. మాబాధను అర్థం చేసుకొని మాకు సహాయం చేయాలని, మాతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇదే విషయంపై గ్రామస్థులు కూడా కొంత మంది కలెక్టర్ గారికి ఫిర్యాధు కూడా చేసినట్లు తెలిసింది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే అసభ్యంగా ప్రవర్తిస్తే ఇక తాము ఎవరికి చెప్పుకోమంటూ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ పాఠశాలలో ఆరు నుండి పది తరగతుల్లో చదివే మొత్తం విద్యార్థులు సంఖ్య కేవలం 16 మాత్రమే. ఈ 16మంది విద్యార్థులకు గాను విద్యను బోధించటానికి ఉపాధ్యాయులు మాత్రం ఏడుగురు ఉన్నట్లుగా తెలిసింది.

## మోటం రమేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే ఈటల

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రానికి చెందిన బిజెపి నేత మోటం వెంకటేష్ తమ్ముడు నరేష్ గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్‌లోని రెనే ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్న సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శుక్రవారం ఆసుపత్రికి చేరుకుని బాధితున్ని పరామర్శించి మెరుగైనా వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, చొప్పరి వేణు, దాసారపు రాజు లు ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ**

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



నూతన సంవత్సర వేడుకల్ని యువత ప్రశాంతంగా జరుపుకోకపోతే చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అధిక మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు అన్నారు. అర్థరాత్రి 12 తర్వాత డిజే లు పెట్టి,డ్యాన్సులు కేరింతలు బహిరంగ ప్రదేశాలు మద్యం సేవిస్తూ దొరికితే చట్టం తనపని తను చేసుకుపోతుందని హెచ్చరించారు. మద్యం సేవించి ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం వ్యక్తిగత దూషణలు ఆసభ్య సందేశాలు వీడియోలు పంపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జీవితం చాలా విలువైందని తాగి ప్రమాదాలకు గురైతే తమ కటుంబాల రోడ్డు పాలవుతాయని యువత గుర్తించుకోవాలన్నారు. జీవితాలను నాశనం చేసుకోవద్దు అని కోరారు. నిరంతరం పోలీస్ పర్యవేక్షణ ఉంటుందని నూతన సంవత్సరాల వేడుకలు విషాదంగా మారకుండా యువత జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేయాలి

**-- జమ్మికుంటలో ధర్నా నిర్వహించిన అయ్యప్ప స్వాములు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



హిందువుల ఆరాధ్య దైవం అయ్యప్ప స్వామిని కించపరుస్తూ హిందువుల మనోభావాలు దెబ్బతినేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను అరెస్టు చేయాలని జమ్మికుంట బస్టాండ్ వద్ద అయ్యప్ప దీక్షాపరులు గురు స్వాములు భక్తులు ధర్నా నిర్వహించారు. అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అయ్యప్ప స్వాముల మనోభావాలు దెబ్బతీసిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు సిరిమల్ల జయేందర్ గురుస్వామి, గురు స్వాములు అనుమాస రాజేందర్, బెజ్జంకి సదాచారి, ఎదులాపూరం అశోక్, చంద్రమౌళి, అయ్యప్ప దీక్షపరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని కల్లూర్ గ్రామంలో అయిలాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారు ఆర్థిక అక్షరాస్యతపై కళాకారుల బృందంచే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ క్రాంతి కుమార్, ఉపసర్పంచ్ సంకె రాకేష్,ఎంపీటీసీ చిట్నేని లతరమేష్,వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాల సందర్శన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని ధర్మారం గ్రామంలో గల వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిని నాగమణి సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డ్రం సీడర్ ద్వారా కూలీల ఖర్చు తగ్గి అధిక లాభాలు రైతులు పొందవచ్చిని ఈపద్ధతితో నారుమడికి ఖర్చు ఉండదన్నారు.వరిసాగు అసక్తి గల రైతులు వ్యవసాయ శాఖ డ్రం సీడర్‌ను ఉపయోగించు కోవలసిందిగా కొరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇప్ప మంగరాజేంధర్,ఎంపీటీసీ నాగిరెడ్డి సుభాష్‌రెడ్డి,ఎఈఓ మమత,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన జయంత్‌కు ఆర్థిక సహాయం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



హైదారబాద్‌లో గురువారం సాయంత్రం జల విహార్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ హెల్త్ కేర్ వైద్య రత్న అవార్డుల కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ కట్కూరి రమేష్‌లు వైద్య నిర్వాహకులు జెఎంజీ అధినేత మాదిరెడ్డి జగన్నాథం ద్వారా తెలుసుకుని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంకు చెందిన ఎంబిబిఎస్ స్టూడెంట్ మోతే జయంత్‌ను స్వగ్రామం నుండి ఈ కార్యక్రమానికి ఆహ్వానించి తన మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ ఫీజు మొత్తాన్ని ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ కట్కూరి రమేష్‌లు లక్ష రూపాయల నగదును జయంత్‌కు అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య రత్న అవార్డు గ్రహీతలైనటువంటి కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని భాస్కర్ రావు, మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీ ఎండి. డాక్టర్ ప్రీతి రెడ్డి, డాక్టర్ ఆర్‌వి. ప్రభాకర్ రావుతో పాటు ఎస్ఆర్ఆర్ కంపెనీ వారిని మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా సహాయం పొందిన ఎంబిబిఎస్ విద్యార్థి జయంత్ వారికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ (ధర్మారం) మారెపల్లి బిక్షపతితో పాటు గడ్డం కుమార్ పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి

**- మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి**
**- అడవీ శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాల తనిఖీ**

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి సూచించారు. శుక్రవారం ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట శాలను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా... లేదా... అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంపై ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందేలా చూసే భాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. త్వరితగతిన పాఠశాల ఆవరణలో క్రీడా ప్రాంగణం ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలపై ప్రత్యేకాధికారి దృష్టికి పాఠశాల హెచ్‌ఎం పుష్పలత తీసుకెళ్లారు. ఇటీవల గ్రామ పంచాయతీ నిధులతో పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆయన వెంట ఎంపిఓ వేణు మాదవ్, సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఉపాధ్యాయులున్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల సేవలు అభినందనీయం

**-మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పర్శరాం**

కోనరావు పేట,ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని కోనరావుపేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోపు పర్శరాం అన్నారు. శుక్రవారం మండలంలోని గొల్లపల్లి వట్టిమల్లలోని అంగన్‌వాడీ కేంద్రం-3లో ఇటీవల బదిలీ పై వెళ్లిన సూపర్‌వైజర్ నిర్మల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు పూర్తి స్థాయిలో ఆరోగ్య అలవాట్లు, సూచనలు, జాగ్రత్తలు చెప్పడంలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. అదేవిధంగా చిన్నారుల పట్ల వారు చూపుతున్న శ్రద్ధ వర్ణించలేనిదన్నారు. వారికి పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం ఇటీవల బదిలీ పై వెళ్లిన ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపర్‌వైజర్ గంగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు శీలా, తారా, హాసీనా, జ్యోతి, విజయ, చంద్రకళ, మంగ, సంతోష, మాధవి, రమణ, మల్లిక, స్వప్న, లక్ష్మి, మణేమ్మ తదితరులు ఉన్నారు.

## మైనార్టీలకు కేటాయించిన భూమి కబ్జా

**- మంత్రులు, అధికారులు ఇచ్చిన భూమికే రక్షణ కరువు-**
**- సర్వే నెంబర్ 629 లో జరుగుతున్న అక్రమ దందాలు**
**- ధర్నా చేసిన ముస్లీం నాయకులు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని సర్వే నెంబర్ 629లో మైనార్టీల షాదీ ఖానా కొరకు హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్‌లు మైనార్టీల కొరకు 5 గుంటల స్థలాన్ని సర్వే నెంబర్ 629 లో కేటాయించి వారికి కలెక్టర్ చేత ప్రోసిడింగ్ కాపీ ఇప్పించారు. అప్పటి నుండి మైనార్టీలు వారు వారి కమ్యూనిటీ నుండి కొంత ఆదాయం జమ చేసుకుని మినీ షాధీఖానా నిర్మించుకుందామని ప్రయత్నం చేసుకుంటుండగా ఆ స్థలాన్ని కొంత మంది కబ్జాదారులు అక్రమించుకుని నివాసాలు నిర్మించుకున్నారని శుక్రవారం మైనార్టీ సోదరులు ఆ స్థలం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... ముస్లీం మైనార్టీల కొరకు రాష్ట్ర ప్రభుత్వం 5గుంటల స్థలాన్ని సర్వే నెంబర్ 629 కేటాయించగా కొంత మంది ఆ స్థలాన్ని సర్వే నెంబర్ 629 హద్దులు చూపించారని కానీ ఇప్పుడు ఆ స్థలంలో కొంత మంది ఆ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడడం కనబడుతుందని వారు ఆ స్థలం వద్ద ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి ఆ స్థలం వద్దకు చేరుకుని ముస్లీం సోదరులతో మాట్లాడి ఎమ్మార్వో అందుబాటులో లేరని వారు రాగానే మీ సమస్యను వారి దృష్టికి తీసుకవెళ్ళి విషయం తెలియజేస్తామని అన్నారు. అనంతరం మా స్థలం మాకు కావాలంటూ మైనార్టీ సోదరులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి. జాకీర్, పసియోద్దీన్, జానీ, సజ్జు, ఇమ్రాన్, బాబా, సలీం, ఉబెర్, మున్వర్‌తో పాటు పలువురు ముస్లీం నాయకులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**- రామగుండం ట్రాఫిక్ సిఐ కె.ప్రవీణ్ కుమార్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



డిసెంబర్ 31 వేడుకల సందర్భంగా ఎలాంటి సంఘ టనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏరియాలో నిర్వహించడం జరుగుతుందని ట్రాఫిక్ సిఐ కె.ప్రవీణ్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 31 సాయంత్రం 6గంటల నుంచి జన వరి 1 ఉదయం 5గంటల వరకు ఈ తనిఖీలు ఉంటాయని ఆయన తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తనిఖీ చేసే సమయంలో ఫొటోలు, వీడియోలు రికార్డు చేయబడునని తెలిపారు. తనిఖీల్లో పట్టుబడ్డ వ్యక్తుల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, పట్టుబడిన వ్యక్తి వివరాలు ఆధార్ కార్డుతో జతపరచడం జరుగుతుందని, సమాచారాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు అయితే సంబంధిత అధికారులకు వివరాలు పంపుతామని తెలిపారు. జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా ఉంటు ందని, అవసరమైతే లైసెన్స్ రద్దుకు సిఫారస్సు చేస్తామని తెలిపారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అపశృతి జరగకుండా కుటుంబాలతోనే కలిసి ఇండ్లలో వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## న్యూ ఇయర్ వేడకలకు డీజేల అనుమతులు లేవు

**రోడ్లపై వేడుకలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదు**

**సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ దాస సుధాకర్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకలకు డీజేలు గానీ సౌండ్ సిస్టంలకు ఎలాంటి అనుమతులు లేవని, రోడ్లపై వేడుకలను నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని, మధ్యం త్రాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్తారని ఎస్సై సుధాకర్ అంటున్నారు. వీరు మాట్లాడుతూ శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజుల పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని, కనీస జాగ్రత్తలు పాటించకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, మధ్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడినట్లు అయితే అట్టి వాహనాన్ని తప్పకుండా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు భయాందోళనలకు గురయ్యే క్రాకర్స్, ఆర్కెస్ట్రా, సౌండ్ సిస్టం, అత్యధిక మోతాధులో గల సౌండ్ సిస్టం డీజే ఏర్పాట్లకు అనుమతి లేకపోగా వాటిని నిషేదించడం కూడా జరిగిందని ఎస్సై అన్నారు. ప్రతి ఒక్కరు ఇంట్లోనే నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని, నూతన సంవత్సరానికి సంతోషంగా స్వాగతం పలకాలని, మన సంతోషం మరొకరికి దు:ఖం కాకూడదని, శాంతియుత వాతావరణంలో న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలని చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ మండల ప్రజలను కోరుతూ, సదా మీ మేలుకోరే మీ చిగురుమామిడి పోలీసులు అని అంటున్నారు.

## చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ భూమి కొనుగోలు

**సంఘ భవన నిర్మాణం కోసం 6 లక్షల ఆర్థిక సహాయం**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల చత్తాద శ్రీ వైష్ణవ సంఘ భూమి కొనుగోలు, సంఘ భవన నిర్మాణం కోసం 6 లక్షల రూపాయలు విరాళంగా అందజేసిన చాత్తాద శ్రీ



వైష్ణవ సంఘం అఖిల భారత అధ్యక్షులు శ్రీమాన్ శ్రీ తిరుక్కోవెల రామానుజన్. జగిత్యాల చాత్తాద శ్రీవైష్ణవ సంఘం అధ్యక్షులు శ్రీకూర్మాచలం రఘునందన్, ప్రధాన కార్యదర్శి తిరుక్కోవెల మధుసూదన స్వామిని కలిసి జగిత్యాలలో సంఘ భూమి, భవన నిర్మాణం చేసుకుంటామని చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆల్ ఇండియా అధ్యక్షులులైన శ్రీతిరుక్కోవెల రామానుజంను కలిసి ఆర్థిక సహాయం గురించి కోరడం జరిగింది. దీనికి గాను వీరి స్పందించి హైదరబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో జగిత్యాల సంఘ భవన నిర్మాణం కోసం 6 లక్షల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మిగితా తెలంగాణలో గల 33 జిల్లాలకు కూడా సంఘ భవన నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు నగదుగా ఇస్తారని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రామానుజం మాట్లాడుతూ వైష్ణవులు సంఘంలో సాంఘీకంగా ముందు వరసలో ఉన్న ఆర్థికంగా వెనుకబడ్డారని చాత్తాద శ్రీ వైష్ణవులు అర్చకులుగా ఆయుర్వేద వైద్యులుగా గురువులుగా ఎందరినో తీర్చిదిద్దారని సమాజంలో రామానుజ తత్వాన్ని ప్రచారం చేస్తూ, వైష్ణవతత్వాన్ని వ్యాప్తి కోసం నిరంతరం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ ఫిల్మ్ కార్పోరేషన్ డెవలప్మెంట్ అధ్యక్షులు శ్రీమాన్ కూర్మాచలం అనిల్, పర్యాద కృష్ణమూర్తి, రామానుజం ఫిలాసఫికల్ ఫౌండేషన్ అధ్యక్షులు మాచవరం వెంకటేశ్వర్లు, సుదర్శన వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్, కర్పూరం గోపిధర్, లయన్ కిరణ్, కర్పూరం రాజేంధర్, బెల్లంకొండ పద్మావతి, తిరునగిరి రాధా, కృష్ణస్వామి, పివి సాగర్, శ్యాంసుంధర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి నూతన ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేసిన భక్తులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ఆబాది జమ్మికుంటలో జీర్ణోధారణ అయిన తర్వాత నూతన ఆలయ అభివృద్ధి కోసం మడిపల్లి గ్రామానికి చెందిన ఓల్లాల దామోదర్ రూ. 10116, ఆబాది జమ్మికుంటకు చెందిన శ్రీ లక్ష్మి వెంకట రమణ ఆగ్రోస్ రూ. 10116 విరాళాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి కోసం విరాళాలు ఇచ్చి సహకరించినందుకు ఆలయ నిర్వాహకులు దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యనిర్వహణ కార్యదర్శి ఆకుల మహేందర్, ఆకుల రాజేందర్, కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, పొనగంటి సురేష్, దీటి ధర్మేందర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి అభివృద్ధికి సహకరించిన వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

మెటుపల్లి వార్త

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలకు జనాభా ప్రతిపాదికన 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగ నియమకాల్లో 3మీటర్ల ఎనిమిది ఇంచుల నుంచి నాలుగు మీటర్లకు పెంచిన దానిని వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయితీలకే కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్‌కి మళ్ళించవద్దని డిమాండ్ చేస్తూ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఏవోకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ బిసి కుల జనగణన వెంటనే ప్రకటించాలని చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని ఇప్పటివరకు కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలను పట్టించుకోవకపోడం విచారకరమన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లో బిసి, ఎస్సి, ఎస్టి మత మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. పోలీస్ రిక్రూమెంట్‌లో లాంగ్‌జంప్‌లో 3మీటర్ల ఎనిమిది ఇంచుల నుంచి నాలుగు మీటర్లకు పెంచడం వల్ల చాలామంది నిరుద్యోగులు నష్టపోతున్నారాని తెలిపారు. ఈవెంట్స్‌లో రన్నింగ్ చేస్తుండగా లింగమల్ల మహేష్, సతీష్‌లు అనే నిరుద్యోగులు మృతి చెందారాని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ కీతో వేరే పథకాలకు మళ్ళిస్తున్నారాని దీంతో చాలామంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల ్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్ర మంలో బిఎస్పి నియోజకవర్గ నాయకులు కోల రాములు, గోరుమంతుల ప్రభాకర్, పట్టణా ధ్యక్షుడు రాందాస్, నరేష్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణ టీచర్స్‌యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల తెలంగాణ టీచర్స్ యూనియన్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కొండి కొప్పుల రవి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడిగా గంగారపు చిరంజీవి, ప్రధాన కార్యదర్శి గద్దెపాక జీవన్, అసోసియేట్ అధ్యక్షుడుగా అనుముల బాలకిషన్, ఉపాధ్యాక్షురాలుగా బండి పద్మ, కార్యదర్శులుగా ఎం.సంగీతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రవి తెలిపారు. అనంతరం ఎన్నుకున్న అధ్యక్షుడు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తేమన్నారు. ఉపాధ్యాయులకు సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒత్తిడి తీసుకువస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తడుకల సురేష్, ఉపాధ్యాయులు మాణిక్యం, సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జడ్పి చైర్‌పర్సన్ వసంతలకు ఘన సన్మానం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని జగ్గాసాగర్ కొండస్వామి ఆలయ కమిటి ఆధ్వర్యంలో మెట్‌పల్లి టిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతలకు కొండస్వామి చిత్రపటాలను బహుకరించి శాలువతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కొరకు టిటిడి నుంచి రూ.10లక్షల నిధులు మంజూరు కాగా అదనంగా మరిన్ని నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కోరగా...స్పందించిన ఎమ్మెల్యే రెండవ విడతలో మరిన్ని నిధులు మంజూరు చేయించి కొండస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు లక్ష్మ చిన్నయ్య, పల్లికొండ గంగనర్సయ్య, బండి సంతోష్, బొడ్ల రమేష్, అన్నారపు ముత్తన్న, ద్యావరశెట్టి ప్రసాద్, పుల్ల జగన్‌గౌడ్, ముదాం నర్సింలు, బోగ గంగాధర్‌లు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని కోదండ రామాలయంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతలు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు శుక్రవారం ప్రారంభించారు. ఈమేరకు క్లబ్ అధ్యక్షుడు కట్కం రాకేష్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలకు రేకుర్తి కంటి వైద్యులు కంటి పరీక్షలను నిర్వహించి తగు మందులను పంపిణీ చేశారు. అలాగే కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్‌కు ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల పిహెచ్‌సి ఆరోగ్య కే ంద్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ స్థాయి పిఎస్సిగా ఎంపికైనా సందర్భంగా మండల వైద్యాధికారి రాకేష్‌కుమార్‌ను, వైద్య సిబ్బందిని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జోనల్ చైర్మెన్ శివ శ్రీనివాస్ మాట్లాడుతూ మల్లాపూర్ మండల ఆసుపత్రికి గుర్తింపు తేవడానికి కృషి చేసిన వైద్యులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. షుగర్ టెస్ట్‌లో మండలాన్ని టాప్‌లో ఉంచుటకు కృషి చేసిన లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డా.స్వామికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ మల్లయ్య, మాజీ చైర్మెన్ రుద్ర రాంప్రసాద్, రఫీ, మార్గం రాజేశ్వర్, బాబా, పెద్దిరెడ్డి, లక్ష్మినర్సయ్య, రాకేష్, సత్తార్, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## ఎంపి అర్వింద్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన చిట్టాపూర్ ఉపసర్పంచ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని ఫ్యాక్టరీ చిట్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ అబ్బూరి నవీన్‌గౌడ్‌తో పాటు యువకులు దాసరి మహేష్, దాసరి మధు, పోచంపల్లి రామకృష్ణలు నిజామాబాద్ జిలాల ఆర్మూర్‌లో ఎంపి అర్వింద్ ధర్మపురి నివాసంలో ఎంపి సమక్షంలో బిజెపి పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా ఎంపి అర్వింద్ వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకర్గ నాయకులు జెఎన్.వెంకట్, సురభి నవీన్‌కుమార్, మండలాధ్యక్షుడు రాజ్‌పాల్‌రెడ్డి, నాయకులు ముద్దం సత్యనారాయణగౌడ్, గుండంపల్లి ఉపసర్పంచ్ వేణు, అంజిరాజ్, సీమల, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్‌ను అరెస్ట్ చేయాలని ఫిర్యాదు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం బైరి నరేష్‌ను అరెస్టు చేయాలని పిర్యాదు చేసిన అయ్యప్ప స్వాములు.అయ్యప్ప స్వామిని,హిందూ ధర్మం గురించి అవహేళన చేస్తూ మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అనుచరుడు బైరి నరేష్‌పైన పిడియాక్ట్ నమోదు చేయాలని పిర్యాదు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిజెపి నాయకుడిని పరామర్శించిన ఎంపి అర్వింద్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పట్టణానికి చెందిన బిజెపి ఐటి సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ మిట్టపల్లి సాయికుమార్‌ని ఆయన నివాసంలో నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు పైడిపెల్లి సత్యనారాయణ, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, నాయకులు గుంటుక సదాశివ్, జెఎన్ వెంకట్, సురభి నవీన్, రాజ్‌పాల్‌రెడ్డి, ముద్దం సత్యనారాయణ, జకరయ్య, బత్తిని శంకర్‌గౌడ్, పిన్నంశెట్టి గంగాధర్, గాజంగి జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్థులు ధ్వంసం చేస్తే పిడి యాక్ట్

### -మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

డిసెంబర్ 31 వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆస్థులను ధ్వంసం చేస్తే పిడి యాక్ట్ నమోదు చేయబడునని మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31వేడుకలను శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడునని, అల్లర్లకు పాల్పడవద్దని సూచించారు. కేక్‌లు వేస్తూ త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, ఇతరులకు ఎలాంటి అటంకాలు కల్గించవద్దన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

## ప్రధానిమోదీ తల్లికి శ్రద్ధాంజలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో బిజెపి నాయకులు నరేంద్రమోడీ తల్లి హీరాబెన్‌కు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. భారత దేశంను ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలుబెడుతున్నటువంటి మహారాజును కన్నటువంటి మాతృమూర్తికి రుణము తీర్చలేనిదని తమ ఆత్మకి శాంతి చేకూరాలని పలువురు ఆ భగవంతున్ని వేడుకుంటున్నామన్నారు.వందేళ్ల వయసున్న ఆమె అహ్మదాబాద్ నివాసంలో 2 రోజుల క్రితం అస్వస్థతకు గురయ్యారు.యూఎస్ మెహతా ఆసుపత్రికి తరలించి,చికిత్స అందించారు.అయినప్పటికి వయో సంబంధ సమస్యలతో చికిత్స ఫలించకపోవడంతో మరణించారు.ఈ ఏడాది జూన్‌లో హీరాబెన్ 100 ఏళ్ల పూర్తి చేసుకున్నారు.

# పేదల ఇండ్ల నిర్మాణానికి రూ..5లక్షల ఆర్థికసాయం అందించాలి

## -సిపిఎం పార్టీ జోన్ సుంకరి సంపత్



మానకొండూర్, ప్రభాతవార్త : ఇంటి నిర్మాణం చేసుకోవడానికి సొంత జాగా ఉన్న పేదప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఆర్థిక సహాయంగా అందించాలని సిపిఎం పార్టీ మానకొండూర్ జోన్ కార్యదర్శి సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మానకొండూర్ తాహసీల్దార్ లక్ష్మారెడ్డికి సిపిఎం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుంకరి పంపత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొదట సొంత జాగా ఉన్నవాళ్లకు 5లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహకారం చేస్తామని ప్రకటించి దాన్ని మళ్లీ 3లక్షల రూపాయలకు కుదించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఒక ఇంటికి 5లక్షల రూపాయలు చొప్పున గత నాలుగు సంవత్సరాల క్రితం కాంట్రాక్టర్లతో ఒప్పందం గురించి 5లక్షల రూపాయలు నిర్మాణ వ్యయంకి సరిపోవటం లేదంటూ కాంట్రాక్టర్లు అందోళన చేసిన విషయం తెలిసేందే, కాంట్రాక్టర్లకే 5లక్షలు రూపాయలు సరిపోక చేసి పనులను బిల్లు రావడం కోసం నాసిరకమైన నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. నిరుపేద ప్రజలు 3లక్షలతో ఇంటి నిర్మాణం చేయడం ఏవిధంగా సాధ్యపడుతుందని, అందుకే గతంలో ఇచ్చిన హామీ చేరకు ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఆర్థిక సహకారాన్ని వెంటనే అమలు చేయాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహకారాన్ని అందించే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలి కోరారు. ఇప్పటివరకు ఇంటి జాగా నిర్మాణం కోసం ఆర్థిక సహకారాన్ని అందించే విషయమై మాకు ఎటువంటి ఆదేశాలు రాలేదని, వచ్చిన వెంటనే పేదలందరికి ఈసంక్షేమ పథకం అందే విదంగా కృషి చేస్తామని తాహసీల్దార్ తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ సభ్యుడు శ్రీరాముల నారాయణ, పార్టీ సభ్యుడు మర్రి పోచయ్య, పలవేని శ్రీనివాస్, గట్టు సతీష్, ఎస్ గంగారం తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవ నిర్వహణ

చొప్పదండి ప్రభాతవార్త:



మండలపరిధిలోని కొలిమికుంట గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ సభ అద్యక్షతన స్థానిక గ్రామ పంచాయితి కార్యాలయంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్ ముఖ్య అథితిగా పాల్గొని జస్టిస్ పున్నయ్య కమిటి నివేదిక ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల చివరి రోజు అన్ని మండలాల్లో నిరవదికంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని అందరికివివరిస్తూ కులవివక్షలు ఏర్పడకుండా అందరిని సోదరాబావంగా ఉండేటట్లు చేస్తుందని అన్నారు. ప్రతి నెల జరిగే ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు గైర్హాజరు పట్ల కార్యర్కమం నిరుగారుతుందని వచ్చేనెలలో నైనా అందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అలాగే గ్రామ ప్రజల అభ్యర్ధన మేరకు గ్రామ కుడలిలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సర్పంచ్ కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అద్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎంఇఒ వేణుకుమార్, ఆర్ఐత్రిపాల్సింగ్, పిసిమదుసుదన్, అంబేద్కర్ సంఘం అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, పెద్దెల్లి అనిల్, అంబేద్కర్ సంఘం అద్యక్షులు కొమ్ము ఒదేలు, మాచర్ల రమేష్, పొత్తూరి తిరుపతి, ఎఇఒ రమ్య జ్యోత్స్న, అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి, లావణ్య, ఎఎన్ఎం సుమలత, ఆశవర్కర్ సుజాత, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :



రామకృష్ణ,ఎన్ఎస్వీ విద్యా సంస్థల నూతన సంవత్సర 2023 తెలుగు,ఉర్దూ క్యాలెండర్లను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్లో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ యాద రామకృష్ణ,ప్రిన్సిపల్ రాజేంధర్,ధరూర్ క్యాంప్ కార్యాలయం చైర్మన్ బ్రహ్మాండబెరి నరేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కారించాలని తహసీల్దార్కు వినతి పత్రం

చొప్పదండి ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ మార్చిస్ట్ చొప్పదండి మండల కమిటి రైతు వ్యవసాయ కార్మిక సిఐటియూ కార్మికుల తదితర ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని చొప్పదండి మండల తహసీల్దార్ అంబటి రజితకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు యు శ్రీనివాస్ ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించిందని 39 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చిందని అన్నారు. దీనితో కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఇతర సౌకర్యాలు లేకుండా పోతున్నాయని అదేవిధంగా జిల్లాలోని ఈఎస్ఐ హస్పిటల్ నిర్మించాలని నాలుగు లెబర్ కోడ్లు రద్దు చేయానలి షెడ్యూల్ పరిశ్రమల జీవనం సవరించి గెజిట్ నోటిఫికెషన్ ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని అర్హులన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు.

## టిఎల్ఎం మేళాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగం

ఎలిగేడు,ప్రభాతవార్త :



విద్యార్థులకు విజ్ఞానం పెంచేందుకు టిఎల్ఎం మేళాలు ఎంతో ఉపయోగ పడతా యని సర్పంచులు బూర్ల సింధుజ,కె వెంటేశ్వ రరరావు లు అన్నారు. ప్రాథమిక విద్యను పట్టిష్టం చేస్తూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు నేర్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం శుక్రవారం జడ్పీహెచ్ఎస్ ఎలిగేడు పాఠశాలలో నిర్వహించారు. టిఎల్ఎం మేళాలో గణితం ఇంగ్లీషులో భాగంగా 136 అభ్యాసనా అభివృద్ధి పరికరాలను ఉపాధ్యాయులు ప్రదర్శించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తినీ వెలికి తీయడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. పరిశీలించిన ప్రజాప్రతి నిదులు, అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎంపీవో అనిల్రెడ్డి, మండల నోడల్ అధికారి ఎస్.సదర్శనం,క్లస్టర్ నూడల్ ఆఫీసర్ గుజ్జల జీవన్రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ బొల్లం ప్రవీణ్, సంతోష్రెడ్డి, బాలకృష్ణ, స్వామీజీలతో పాటు ఉపాధ్యాయుల పాల్గొన్నారు.




## ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా వేడుకలు జరుపుకోవాలి

### - గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణు గోపాల్

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



ఎదుటి వారిని ఇబ్బంది పెట్ట కుండా, ఇతరుల మనో భావాలు దెబ్బ తినకుండా, ఆకతాయి పనులకు పాల్పడకుండా శాంతి యుతమైన వాతావరణంలో డిసెంబర్ 31 వేడుకలను జరుపు కోవాలని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణు గోపాల్ ఒక ప్రకట నలో సూచించారు. డిసె ంబర్ 31న రాత్రి సమయంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు గోదావరిఖని టూటౌన్ పరిధిలో ఉంటాయని, తనిఖీల్లో పట్టుబడితే కేసు నమోదు చేయడంతోపాటు బైండోవర్ కూడా చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, జనం పోగు అయి ఉండటం లాంటివి వాటిపై మఫ్టీ టీమ్స్తో తనిఖీలు చేపడుతారని తెలిపారు. డిజె సౌండ్ సిస్టం ఉపయోగిస్తూ, బాణ సంచా కాల్చడం లాంటివి చేస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగే విధంగా వేడుకలు జరుపుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కుటుంబ సభ్యులతో ఇండ్లలో ప్రశాంతంగా వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా టూటౌన్ పరిధిలోని ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బైరి నరేష్పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

చొప్పదండి ప్రభాతవార్త:



అయ్యప్ప భక్తులను కించపరిచినట్లుగా మాట్లాడిన బైరి నరేష్పై కేసు నమోదు చేయాలని చొప్పదండి పోలీస్స్టేషన్లో పలువురు ఫిర్యాదు చేశారు. హిందూ ధర్మాన్ని కించపరిస్తే సహించేది లేదని హిందూబావాలను దెబ్బతీసేలా మాట్లాడిన అతనిపై పిడి యాక్టు నమోదు చేయాలని కోరారు. పిటిషన్ ఇచ్చినవారిలో బైరగోని కిట్టుగౌడ్, పడకింటి క్రిష్ణ, దాడి సురేష్, బత్తిని నరేష్ పాల్గొన్నారు.

## వృద్ధురాలిని అత్యాచారం చేసిన నిందితుడికి 10ఏళ్లు జైలుశిక్ష

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని నిజాయితీ గూడెం గ్రామానికి చెందిన 80ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారం చేసిన ఘటనలో ఇదే గ్రామానికి చెందిన కాలువ రాజు(43)అనే నిందితుడుకి జిల్లా ప్రధాన నాయమూర్తి ప్రతిభ 10సంవత్సరాలు జైతుశిక్ష, రూ.3500జరిమాన విధించినట్లు శుక్రవారం మానకొండూర్ సీఐ రాజ్కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం జనవరి 21-2016న నిజాయితీ గూడెంలో ఒంటరిగా ఉన్న 80ఏళ్ల వృద్ధురాలిపై ఇదే గ్రామానికి చెందిన రాజు అత్యాచారం చేసి ఆమె మృతికి కారణమైన రాజుపై కేసు నమోదు కాగా ఆరెండ్ల అనంతరం నిందితుడు రాజుకు శిక్ష పడేలాగా చేసిన పబ్లిక్ ప్రసుకుటర్ వెంకటేశ్వర్లు, మానకొండూర్ సీఐ రాజ్కుమార్, కోర్టు కానిస్టేబుల్ గుడ్ల యాదగిరిని జిల్లా పోలీస్ కమీషనర్ సత్యనారాయణ అభినందించినట్లు తెలిపారు.

# స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కేసు, బైండోవర్

**- గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ హెచ్చరిక**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



డిసెంబర్ 31 వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతమైన వాతావరణంలో జరుపుకోవాలని, వేడుకల సందర్భంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ తనిఖీల్లో పట్టుబడితే కేసు నమోదు చేయడంతోపాటు బైండోవర్ చేస్తామని గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను ఈ ప్రకటన ద్వారా తెలిపారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఆకతాయి పనులకు పాల్పడకుండా, ఎదుటి వారిని ఇబ్బంది పెట్టకుండా నడుచుకోవాలని అన్నారు. మద్యం దుకాణాలు, బార్స్ అండ్ రెస్టారెంట్స్ ప్రభుత్వం అనుమతించిన సమయపాలన పాటించాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే వారిని అదుపులోకి తీసుకొని జరిమానాలు విధిస్తామని, వాహనం సీజ్ చేస్తామని, లైసెన్స్ రద్దు చేయడం, బైండోవర్ చేయడం లాంటి చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. మఫ్టీ టీమ్స్‌తో అక్రమ సిట్టింగ్‌లు, ఆరు బయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధింపులకు గురి చేస్తూ, ఇబ్బందులు పెట్టే వారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఆర్కెస్ట్రా, డిజెలు, మైకులు ఉపయోగించడం, బాణ సంచా నిషేధం, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సాఫీగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని పురపాలక సంఘ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం సాఫీగా సాగింది. ఈ సమావేశంలో 39అంశాలను కౌన్సిల్‌లో ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు రూ. 15లక్షలు, హరితహారంలో భాగంగా విత్తనాలు, బ్యాగుల కొనుగోలు చేసి మొక్కలను పెంచుటకు రూ. 19లక్షలు, పలు వార్డులో డ్రైన్ స్లాబ్ కల్వర్ట్ మరమ్మత్తుకు రూ. 12లక్షలు, డ్రైనేజీలో చెత్త పేరుకుపోకుండా ఇనుప జాలీల ఏర్పాటుకు రూ. 5లక్షలు, అల్లమయ్యగుట్ట అభయాంజనేయస్వామి గుడి వద్ద పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటుకు రూ. 6లక్షలు, అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ అయాజ్, డీటీసీపీఓ శ్రీనివాస్‌రావు, ఏఈ లక్ష్మీ, టీపీఎస్ రమ్య, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ తిరుపతి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, కౌన్సిల్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతారణంలో జరుపుకోవాలి

**--ఎస్ఐ తోట తిరుపతి**

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతారణంలో జరుపుకోవాలని ఎస్ఐ తోట తిరుపతి మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు డిసెంబర్ 31 సందర్భంగా పలు సలహాలను సూచనలను చేశారు. డిసెంబర్ 31 వేడుకలలో ఎలాంటి ఘర్షణలు చేయరాదని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి అల్లర్లు సృష్టించకూడదని, ఒకవేళ అలాంటి ఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే యువత వేడుకల పేరుతో మద్యం సేవించి రోడ్లపైకి రాకూడదని, డీజేలు,సౌండ్‌బాక్సులు పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని, డిసెంబర్ 31 రాత్రి రోడ్లపై కేక్‌లను కట్ చేయకూడదని హెచ్చరించారు. రోడ్లపై బైక్‌లు, కార్లు అడ్డుగా పెట్టి సెలబ్రేషన్‌లు చేయకూడదని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని, ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపరాదని, అతి వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి కుటుంబాలకు బాధను మిగల్చకూడదన్నారు. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తాగి బైక్ నడిపితే ఫైన్

**-డిసెంబర్ 31వ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి**

**-ప్రజలను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు**

**-ఎస్ఐ రమాకాంత్**

*కోనరావుపేట,ప్రభాతవార్త*



డిసెంబర్ 31వ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలనీ, తాగి బైక్ నడిపితే ఫైన్ వేయడం జరుగుతుందనీ ఎస్ఐ రమాకాంత్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యూ ఇయర్ వేడుకలను సందర్భంగా రోడ్ల పై కేక్‌లు కట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా బహిరంగా ప్రదేశాల్లో మద్యం సేవంచవద్దనీ, రోడ్డులు అడ్డుగా బైక్‌లు పెట్టి వేడుకలు చేయకూడదన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, వారు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. అతివేగం వద్దనీ, తాగి నడిపి ప్రమాదాలకు గురికావద్దన్నారు. ఇప్పటికే నేరస్థుల పై ప్రత్యేక నిఘాను పెంచడం జరిగిందన్నారు. డిసెంబర్ 31న సాయంత్రం నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు ప్రశాంత వాతవరణంలో, శాంతి యుతంగా ఇంటి అవరణలో వేడుకలను నిర్వహించుకోవాలనీ ఆయన సూచించారు. పోలీసులకు మండల ప్రజలు సహకరించానీ ఎస్ఐ రమాకాంత్ కోరారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**-- ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్ రెడ్డి**

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



పాత సంవత్సరానికి వీడ్కోలు, కొత్త ఏడాదికి స్వాగతం పలికే వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్ రెడ్డి సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై సెలబ్రేషన్ చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్లపై వేడుకలను నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్ళారని పేర్కొన్నారు. శనివారం ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. తాగి నడుపుతూ పట్టుబడితే వాహనాలు సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదంలో చిక్కుకొని హస్పటల్ చుట్టూ తిరుగుతూ బాధపడడం కంటే మద్యం సేవించి నడుపక పోవడమే ఉత్తమమన్నారు. నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో ఇళ్ళలోనే జరుపుకోవాలని సూచించారు. కొత్త ఏడాదికి సంతోషంగా స్వాగతం పలకాలని తెలిపారు. మన సంతోషం ఎదుటివారికి బాధ కలిగించవద్దని పేర్కొన్నారు.

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి

**- మంత్రిని కోరిన రామగుండం ఎమ్మెల్యే**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం నియోజక వర్గంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి కోరారు. నియోజక వర్గంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పెండింగ్ పనులు పూర్తి చేసి త్వరగా పూర్తయ్యేలా చూడాలని, కుక్కలగుడూర్ బుగ్గ ఒర్రె మునిగిపోవడం మూలంగా పొలాలకు వెళ్లే రైతులకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. గీత కార్మికుల కుల దైవం ఎల్లమ్మ తల్లి దేవాలయంకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, ఒర్రె వద్ద హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. వీటికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## సిరిసేడులో సివిల్‌రైట్స్‌డే

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో శుక్రవారం సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై, పౌరహక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగిఉండాలని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలసి జీవించాలని సూచించారు. దళిత కాలనీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి.మాధవితో పాటు సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రావు, గ్రామ సర్పంచ్ , పంచాయితీ సెక్రటరీ,ఆశ వర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే

**దేశ ఐక్యతకు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాలి**

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో సంఘటితమై దేశ అభివృద్ధికి పాటుపడాలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బరంపులి రోడ్డులో గల లక్ష్మినారాయణ గార్డెన్లో శుక్రవారం బిజెవైయం శిక్షణ తరగతులు భాగంగా నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎంపి అరవింద్ మాట్లాడుతూ గతంలో భారతదేశంలో అనేక శక్తులు దేశ అభివృద్ధిని క్షీణింప చేశాయని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పరిపాలన చేపట్టిన నాటి నుండి ప్రధానిమోడీ హయాంలో జరిగిన అభివృద్ధి చేపట్టిన పథకాలు అనేకంగా ఉన్నాయని ప్రపంచ దేశాలలో నేడు భారతదేశం కీర్తి పథంలో ఉన్నదన్నారు. భారతదేశంలో యువకులు ఉత్సాహవంతులైన దేశ భవిష్యత్తు,కాపాడే బాధ్యత యువకుల చేతుల్లోనే ఉందని, దేశాభివృద్ధిలో భాగంగా యువకులు ముందుచూపుతో సంఘటితంతో ఐక్యమత్యంగా దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు మూరపెల్లి సత్య నారాయణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్, ప్రధాన కార్యదర్శి చింత అనిల్, రంజిత్‌రెడ్డి, వెంకటేష్, భూమేష్, గంగాధర్, నవీన్, రాజేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలి

**- మహిళా సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యత ఇవ్వాలి**

**- పెద్దపల్లి డిసిపి సిహెచ్ రూపేష్**

<ins>మంథని - ప్రభాతవార్త</ins>



నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా మహిళల సమస్యలపైన ప్రథమంగా ప్రాధాన్యత ఇవ్వాలని పెద్దపల్లి డిసిపి సిహెచ్ రూపేష్ అన్నారు. శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన మంథని సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మంథని పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. మంథని పోలీసు స్టేషన్‌కు వచ్చిన సందర్భంగా సిఐ సతీష్ ఆద్వర్యంలో డిసిపికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసిపి రూపేష్ సర్కిల్ పరిధిలోని క్రైం రికార్డులను,సిడి ఫైల్ ్స, ఇతర రికార్డులను పరిశీలించారు. మంథని సర్కిల్ పరిధిలో ఎక్కువగా కేసులునమోదు అయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ సిబ్బందికి ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని సైబర్ నేరాల విషయంలో ప్రభుత్వం, పోలీసువారు చేస్తున ్న సూచనలను ప్రజలు పాటించాలన్నారు. అదేవిధంగా శాంతి భధ్రతల విషయంలో మహిళా సమస్యల పరిష్కారంలోపోలీసులు ప్రాధాన్యత విదులుగా ఉండాలని అదేవిధంగా పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వహించా లన్నారు. లాఅండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ఎప్పటి కప్పుడు పెట్రోలింగ్‌లు నిర్వహిస్తూ అప్ర మత్తంగా ఉండాలన్నారు. నేర నియంత్ర ణలో ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వీటికి అనుగుణంగా ప్రజ లకు వాటిద్వార కలిగే ప్రయోజ నాలపైన అవ గాహన కల్పించాలన్నారు. భూముల విష యంలో పోలీసులు జోక్యం చేసు కోవద్దని వాటిని కోర్టుల ద్వార సమస్యలన పరిష్క రించుకోవాలని ప్రజలకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి గిరిప్రసాద్, మంథని సిఐ సతీష్, ఎస్సైలు వెంకటేశ్వర్, రాణివర్మ, రాములు, రవిప్రసాద్, దివ్యతో పాటుపోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

<ins>మల్లాపూర్ - ప్రభాతవార్త :</ins>



కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలను అభివృద్ధి పథంలో ఉంచుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు జడ్పిచైర్‌పర్సన్ దావవసంతతో కలిసి భూమి పూజ చేశారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ నిధులతో మల్లాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌కు రూ.10లక్షలతో నిర్మించే పాఠశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నిధుల నుండి మల్లాపూర్ మండల యువత కోరిక మేరకు అతి తక్కువ కాలంలో దుబ్బగట్టు ప్రాంతంలో నిర్మించిన మినీ స్టేడియంను ప్రారంభించారు. అలాగే ఎమ్మెల్యే తనయుడు, బిఆర్‌ఎస్ రాష్ట్ర యువ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోరుట్ల నియోజకవర్గ స్థాయి కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి యువతకు టీ షర్ట్స్, క్యాప్స్ ను పంపిణీ చేశారు అనంతరం జిల్లా పరిషత్ నిధులతో రేగుంటలో రూ.10 లక్షలతో నిర్మించనున్న యూత్ భవనానికి శంఖుస్థాపన చేశారు. అలాగే గుండంపల్లిలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో రూ.10 లక్షలతో నిర్మించే భవనానికి భూమి పూజ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ఉంటున్నాయని నియోజ కవర్గ అభివృద్ధి వేగవంతంగా జరుగు తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యమని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సేవ చేయడానికి సిద్దంగా ఉన్నానని అలాగే ఇప్పుడు నా కుమారుడు సంజయ్ అదే మార్గంలో నడుస్తున్నాడాని తెలిపారు. ఈ కార క్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి సరోజన, తహసీల్దార్ రవీంధర్, ఎంపిడిఒ రాజా శ్రీనివాస్, ఎంపిఓ జగదీష్, ఎంపిటిసి ఆకుతోట రాజేష్, వైస్ఎంపిపి నాగేష్, వన సంరక్షణ సమితి చైర్మెన్ రవీంధర్, బిఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, గ్రామాధ్యక్షుడు లింగస్వామిగౌడ్, మాజీ ఎఎంసి చైర్మెన్ నర్సయ్య, కొమ్ముల జీవన్‌రెడ్డి, నర్సయ్య, హెచ్ఎం అనిత, గంగాధర్, శరత్‌గౌడ్, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినోదం విషాదం కావద్దు

**జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మ**

<ins>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</ins>



వినోదం విషాదం కావద్దని డిసెంబర్ 31 న్యూ ఈయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సింధూ శర్మ మాట్లాడుతూ డిసెంబర్ 31న రాత్రి తాగి బైకు నడపడం, బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ, బైకులను స్నేక్ డ్రైవింగ్ చేస్తూ, తోటివారికి ఇబ్బంది కలిగిస్తూ, అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ సింధూ తెలిపారు. అదే విధంగా రాత్రి 12 గంటల తరువాత రోడ్లపై కేకులు కట్ చేసినా, డిజెలు పెట్టి డ్యాన్సులు చేసినా, మధ్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించినా వారిపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా అతి ఉత్సాహం చూపిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ ఆస్తులను కాని, ప్రజల ఆస్తులని కానీ, ధ్వంసం చేస్తే వారిపై కేసులు, నష్టపరిహారంపై చర్యలుంటాయని తెలిపారు. శుభాకాంక్షల పేరుతో సామాజిక మాద్యమాల్లో అసభ్య సందేశాలు, ఫోటోలు, ఆడియోలు, వీడియోలు పంపిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించ బడునన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో యుక్తముగా కుటుంబ సమేతంగా ఇండ్లలోనే వేడుకలను జరుపుకోవాలని క్షణికావేశంలో తాత్కాలిక ఆనందం కోసం చేసిన చర్యల వలన ప్రమాదాలు జరిగినా అది మీ కుటుంబంలో తీరని నష్టం, పిల్లల భవిష్యత్తు నాశనం కాకుండా చూడాలని పేర్కొన్నారు.

# అల్ఫోర్స్‌లో విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రధానం

<ins>కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:</ins>

విద్యార్థులకు విద్యాతో పాటు క్రీడాల పట్ల అవగాహన కల్పించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఆద్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టులు ప్రధానం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాల్లో ఎన్నో విషయాలను నేర్చుకునేవి ఉంటాయని అన్నారు. క్రీడల్లో లభించే లాబలు ఇతర ఆంశాల్లో విజయం సాధించేందుకు దోహత పడుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడా రంగాల్లో పాల్గొని రాణించాలని ఆకాంక్షించారు. 45 మంది విద్యార్థులకు యెల్లో బెల్టులు, 20 మందికి ఆరెంజ్ బెల్టులు, 5 గురు విద్యార్థులకు గ్రీన్ బెల్టు, ఇద్దరి విద్యార్థులకు బ్రౌన్ బెల్టులు ప్రధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇన్‌స్ట్రక్టర్ కె.వసంత్ కుమార్, శిక్షణ సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రమ్ సిడర్లు రైతులు

# సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ అధికారి ప్రతూష్య**

<ins>ఎలిగేడు,ప్రభాతవార్త :</ins>



డ్రమ్ సిడర్లను పైలెట్ ప్రాజెక్టు కింద జూలపల్లి మండలానికి నాలుగు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రతూష్య అన్నారు. శుక్రవారం పైలెట్ ప్రాజెక్టు పథకం కింద లోక తిరుపతిరెడ్డి, బండి స్వామిలకు చెందిన నాలుగు ఎకరాల నాటుకు డ్రమ్ సీడర్లను అద్దెకిచ్చామన్నారు. డ్రమ్ సిడర్ కావాలనుకునే రైతులు ఏఈవో శ్రీవాణిని సంప్రదించాలని సూచించారు. రోజుకు 250 రూపాయల చొప్పున చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. డ్రమ్స్ సిడర్ల ద్వారా ఖర్చు తగ్గి లాబాలు పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కోఆర్డినేటర్ మల్లారెడ్డి, ఏఈవో శ్రీవాణి, రైతులు లోక తిరుపతి రెడ్డి, బండి స్వామి, ఎలకలపల్లి జంగయ్య, జంగయ్య పాల్గొన్నారు.

## దేశంలోని అతి పెద్ద

# విద్యార్థి సంఘం ఎస్‌ఎఫ్ఐ

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్**

<ins>పెద్దపల్లి, ప్రభాతవార్త.</ins>



కేరళ రాష్ట్రం త్రివేండ్రం అనే ప్రాంతంలో అధ్యయన పోరాటం అనే నినాదంతో స్వతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో 11 మంది సభ్యులతో ఏర్పడి 53 ఏళ్ల విద్యార్థి ఉద్యమంలో దేశంలోని అతి పెద్ద విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్ అని అన్నారు. ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక బస్టాండ్ వద్ద జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్ జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ ఎక్కడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాలు చేస్తుందని అన్నారు. టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 2 నోటిఫికేషన్‌లో గతంలో 165 సెంటిమీటర్లు ఉన్న ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ హైట్‌ను ఇప్పుడు 167.6 సెంటీమీటర్లకు పెంచారని, దీంతో అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొన ఇ తగ్గించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు అర్చన, అనూష, మమత, అఖిల, అభి, ఆదిత్య, గోపి క్రిష్ణ, రాజు, మారుతి, అశోక్, సంజయ్, అభిషేక్ తదితరులున్నారు.

# ఒక్క క్లిక్‌తో ఉద్యోగ సమాచారం

**వారధి మొబైల్ యాప్ ప్రారంభించిన కలెక్టర్**

<ins>కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:</ins>

ఒక్క క్లిక్‌తో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల సమాచారం తెలుసుకునేందుకు, వారధి మొబైల్ యాప్ నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఐటి టవర్ సెంటర్‌లో వారధి మొబైల్ యాప్‌ను జిల్లా కలెక్టర్, జడ్పీ సిఈఓ ప్రియాంకతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే వారికి మాక్ టెస్టులు, స్టడి మెటిరియల్‌తో పాటు గతంలో జరిగిన ప్రశ్న పత్రాలను ఈ మొబైల్ యాప్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా స్థానికంగా అందుబాటులో ఉండే ఉద్యోగాల వివరాలను ఎప్పటికప్పుడు జత చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మొబైల్ యాప్ గురించి అందరికి తెలిసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారధి సెక్రటరీ ఆంజనేయులు, టీం యాప్ సంస్థ ప్రతినిధి కృష్ణచైతన్య, వారి బృందం పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ముందు అయ్యప్పస్వాముల ధర్నా, రాస్తారోకో

### - హిందూ దేవతలను అవమానపర్చిన వ్యక్తిని వెంటనే శిక్షించాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలో అయ్యప్పస్వామి భక్తులు కలెక్టరేట్ ముందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. శుక్రవారం రోజు నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి అయ్యప్ప స్వామి భక్తులు ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములు మాట్లాడుతూ హిందూ దేవతలను, అయ్యప్పస్వామిని కించపరిచేవిధంగా మాట్లాడిన భారత్ నాస్తిక్ సమాజానికి చెందిన బైరి నరేష్‌ను వెంటనే అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. కలెక్టరేట్ ముందు, రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అయ్యప్పస్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన బైరి నరేష్‌పై పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని పీడియాక్ట్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటల్లో చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదంటే హిందువులంతా ఏకం కావాలని సూచించారు. అనంతరం కార్యాలయ అధికారికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు, పలువురు పాల్గొన్నారు.

## జనవరి 3లోపు బిల్స్‌రాకుంటే జిల్లా సర్పంచ్‌ల మూకుమ్మడి రాజీనామాలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు చేపట్టిన పనులకు బిల్లులు జనవరి 3వ తేదిలోపు రాకుంటే సర్పంచ్‌లమందరం మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజు నిర్మల్ పట్టణంలోని ఐబిలో ఏర్పాటుచేసిన సర్పంచ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి ఎస్ఎఫ్‌సి నిధులను ప్రతీనెల ఇవ్వడంలేదని, కేంద్ర ప్రభుత్వం ఐఎఫ్ఎస్సీ నిధులు ఇవ్వడంలేదనే కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వకపోవడం సర్పంచ్‌లపై కక్షసాధింపు చర్య సరైంది కాదన్నారు. గ్రామ స్వరాజ్యమంటే నిధులు ఇవ్వకపోవడమే గ్రామ స్వరాజ్యమా అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. సర్పంచ్‌లు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఎద్దేవచేశారు. సర్పంచ్‌లమందరం మూకుమ్మడిగా రాజీనామాలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటంచేస్తామని హెచ్చరించారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి 3వ తేదిలోపు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, దిలావర్‌పూర్ సర్పంచ్ వీరేష్ కుమార్, జిల్లాలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పారమిత ప్రధానోపాధ్యాయుడికి అత్యుత్తమ విద్యావేత్త అవార్డు

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ పారమిత ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ సంజయ్ భట్టాచార్జీ అత్యుత్తమ విద్యావేత్త అవార్డును అందుకున్నట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ ప్రసాద రావు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.డిసెంబర్ 17,18 తేదిలలో ఎన్ఎస్‌డిసి,మినిస్ట్రీ ఆఫ్ నేషనల్ స్కిల్ డెవలాప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ప్రోగ్రామ్‌లో పాల్గొని,భారత విద్యా వ్యవస్థలో మారుతున్న యుగం గురించి ప్రసంగించి ఈ అవార్డును అందుకున్నట్లు ఆయన తెలిపారు.అవార్డు సాధించిన సంజయ్‌ను పాఠశాల డైరెక్టర్స్,సిబ్బంది అభినందించారు.

# అభివృద్ధిపై బీజేపీ చర్చకు సిద్ధమే

### -బిఆర్ఎస్ పార్టీలో నుండి బీజేపీకి మంతనాలు చేస్తున్న నేతలు
### -బిఆర్ఎస్ పార్టీ సవాలకు..బీజేపీ
### -బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, చేసిన అభివృద్ధిపై బిఆర్ఎస్ పార్టీ నేతల సవాల్‌కు బీజేపీ పార్టీ చర్చకు సిద్ధమే అని మానకొండూర్ బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ప్రతి సవాల్ విసిరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే రసమయి పనితీరు జోకుడు బంద్ చేసి మానకొండూర్ నియోజకవర్గ ప్రజా సమస్యలపై అభివృద్ధిపై దృష్టి సారించాలని, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్ అవగాహన రాహిత్యంతో, మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ పనికిరాని వ్యాఖ్యలు మానుకొని హుందాగా మాట్లాడితే మంచిదన్నారు. రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రసమయి బాలకిషన్ నియోజకవర్గానికి చేసింది ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. 9ఏళ్లలో నియోజకవర్గాన్ని అధ్వానంగా మార్చారని, మానకొండూర్ మండలంలోని అనేక ప్రాంతాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, బిఆర్ఎస్ నాయకులకు కనబడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో పనిచేశామని చెప్పుకునే దమ్ము మీకుంటే ప్రతి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ మానకొండూర్ నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించారన్నారు. మానకొండూర్ నియోజకవర్గం నుండి జగిత్యాల-కరీంనగర్-వరంగల్ నాలుగు వరసల నేషనల్ హైవే కోసం 4600కోట్లు, అలాగే నియోజకవర్గం నుండి కరీంనగర్-హసన్‌పర్తి రైల్వే లైన్ మంజూరు చేయించారని తెలిపారు. కరోనా పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడానికి సొంత ఖర్చులతో మానకొండూర్ మండల ఆసుపత్రికి అంబులెన్స్, మెడికల్ పరిక రాలు ఉచితంగా బండి సంజయ్ అందిం చారని తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ బండి సంజయ్ కుమార్ చేసిన సేవలు అభివృద్ధిపై తెలుసుకుంటే మంచిదని, రాజకీయాలకోసం పనికిమాలిన వ్యాఖ్యలు చేయడం మానుకుంటే మంచిదని హితవు పలికారు. అభివృద్ధిపై చర్చకు సిద్ధమని టైం, డేట్, చెప్తే చర్చకు బీజేపీ రెడీ అని సవాల్ విసిరారు. బీజేపీ పార్టీకి అభ్యర్థులే కరువన్న శేఖర్‌గౌడ్ మీపార్టీలో నుండి నేతలే బీజేపీ పార్టీలోకి వచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బీజేపీ నేతలతో మంతనాలు జరుపుతున్నారని, పార్టీకి బలం లేకుంటే వాళ్ల ఎందుకు మంతనాలు పంపి స్తున్నారని తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణాచారి, మండల ప్రధానకార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, ప్రధానకార్యదర్శి ఎదులాపురం ఆశ్వంత్‌తేజ, నాయకులు నందగిరి బలరాం, రుద్రోజు గణేష్, తాళ్లపల్లి తిరుపతిగౌడ్, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డీజీపీ చేతులమీదుగా అవార్డు స్వీకరించిన ఒకటన పట్టణ సీఐ కె. సత్యనారాయణ

### రాష్ట్రంలోనే క్లస్టర్ త్రీ విభాగం నందు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్

### ప్రత్యేక అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి

*ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :*



గురువారం హైదరాబాద్ నందు రాష్ట్రంలోని అయిదు విభాగాల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న ఉత్తమ పోలీస్ స్టేషన్లకు రాష్ట్ర డీజీపీ ఎం. మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డుల ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ త్రీ విభాగం నందు రాష్ట్రంలో 187 పోలీస్ స్టేషన్లలో ఉత్తమ ప్రథమ కనపరిచి 17 వర్టికల్స్ నందు మంచి పనితనంతో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు రాష్ట్రంలోనే మొదటిస్థానం వచ్చింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ కె.సత్యనారాయణకు రాష్ట్ర డీజీపీ చేతులమీదుగా అవార్డు ప్రధానం జరిగింది. ప్రజలతో సిబ్బంది మెసులుకునే విధానం, ముందస్తు సమాచారం సేకరించడం, స్టేషన్ శుభ్రంగా ఉంచడం, రికార్డుల క్రమబద్దీకరణ, సిబ్బంది ఆన్‌లైన్ వివరాల సేకరణ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ అవార్డులను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ కె. సత్యనారాయణను పోలీస్‌స్టేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. విధులను సక్రమంగా నిర్వర్తించడం వలన అవార్డులను సాధించవచ్చని తెలియజేశారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన

## వైద్యసేవలు అందించాలి

### కలెక్టర్ ఆర్వి.కర్ణన్

*కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్,వైద్య సిబ్బందికి సూచించారు.శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలు,ప్రగతిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమిక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాత శిశు ఆసుపత్రి,జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన టిఫ్ఫా స్కానింగ్ మిషన్‌తో రోజుకు కనీసం 20మంది గర్భిణీలకు స్కానింగ్ చేయాలని సూచించారు.రేడియాలజిస్ట్ సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు.కోవిడ్ కొత్త వేరియెంట్ జిల్లాలో వ్యాప్తి చెందకుండా ఉండేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ వ్యాక్సినేషన్ వెంటనే పూర్తి చేయాలన్నారు.కోవిడ్ కేసులు పెరుగకుండా బయట ప్రాంతాల నుంచి



వచ్చిన వారికి వ్యాదీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.కోవిడ్ ట్రీట్‌మెంట్‌కు కావాలసిన మందులు,ఆక్సిజన్ నిల్వలు,ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.పోషకహర పునరావాస కేంద్రాల్లోకి అర్హులైన పిల్లల్ని,రోగులను పంపించాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.గర్భిణీల వివరాలను 100 శాతం నమోదు చేయాలన్నారు.చెల్పూర్ పిహెచ్‌సిలో ఇంటింటి సర్వే నిర్వహించి గర్భిణీల వివరాలను నమోదు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జువెరియా,జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సబితా,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ రత్నమాల,ప్రోగ్రామ్ అధికారులు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆలయ అభివృద్ధికి కేసీఆర్ నిధులు కేటాయించడం అదృష్టం

## -- గత పాలకులు నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ నిధులు ఇచ్చారు

## -- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

**మల్యాల, ప్రభాత వార్త:**

దేశంలోనే అత్యంత మహిమాన్విత శక్తి గల ఉత్తర తెలంగాణలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి ఎందరో పాలకులు, మంత్రులు వచ్చి ముడుపులు కట్టి తమ కోరికలు నెరవేర్చుకున్నారే తప్ప ఆలయ అభివృద్ధికి పట్టించుకోలేదని, అయినా తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి ధ్యేయంగా సిఎం కేసీఆర్ కొండగట్టు అభివృద్ధికి 100 కోట్లు ప్రకటించడం అదృష్టమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. కొండగట్టు అభివృద్ధికి నిధుల వర్షం కురిపించిన సిఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ మండల సమావేశం తీర్మానించింది. ఇప్పటికే కొండగట్టులో సుమారు 43 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం తో పాటు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాబోయే వేసవి దృష్ట్యా గ్రామాల్లో మిగిలిపోయిన పనులను మిషన్ భగీరథ అధికారులు వెంటనే పూర్తి చేసి అన్ని గ్రామాల్లో తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలను విస్తరించడానికి ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలను రెండు నెలల్లో ప్రారంభించాలన్నారు.

**-- సమస్యలపై నిలదీసిన సభ్యులు.....**

మల్లెగుట్ట సమీప నుండి ప్రతిరోజు మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని, దీనికి సమాధానం చెప్పాలని ఎంపిటిసి రాచర్ల రమేష్ ప్రశ్నించారు. దీంతో మల్యాల సర్పంచ్ సుదర్శన్ జోక్యం చేసుకుని మార్కెట్ కమిటిలో రైతులకు ధాన్యం నిలువకు స్థలం పెంచేందుకు మట్టి తీస్తున్నట్లు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన రెవెన్యూ అధికారులు సమావేశానికి తగు సమాచారంతో రాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడా ప్రాంగణాల ఏర్పాట్లు తమకు సమాచారం లేకుండా ఇష్టారీతిగా స్థలాలను ఎంపిక చేస్తున్నారని సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, వైస్ ఎంపిపి పోతాను రవి అధికారులు నిలదీశారు. బల్వంతపూర్‌లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ట్రాక్టర్ నిరూపయోగంగా ఉందని, పాత రిక్షాల ద్వారానే చెత్తను తొలగించడం వల్ల హస్తవ్యస్తంగా మారిందని ప్రతినెల కిస్తులు మాత్రం చెల్లిస్తున్న ట్రాక్టర్‌ను పట్టించుకోవడం లేదని ఎంపిటిసి సంఘని రవి ఆరోపించారు. ఎమ్మెల్యే ద్వారా అందజేసిన ఆసరా పెన్షన్ కార్డులు పొందిన వారిలో కొందరిని అనార్హులు గా తొలగించారని వితంతువులను కూడా చూడాకుండా కార్డులను ఏరివేత చేయడం వల్ల పెన్షన్ అందక ఇబ్బందులు పడుతున్నారని ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, జడ్పిటిసి రామ్ మోహన్ రావు, వైస్ ఎంపిపి రవి, ఎంపిడివో శైలజా, సింగిల్ విండో చైర్మన్లు రామలింగ రెడ్డి, సాగర రావు, మధుసూదన్ రావు, అధికారులు పాల్గొన్నారు.




# అయ్యప్ప స్వామిని దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

## -- అయ్యప్ప మాలాదారులు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

అయ్యప్పస్వామి ని దూషించిన వ్యక్తిపై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని అయ్యప్ప సేవా సమితి సభ్యులు, మాలాదారులు శనివారం ఎల్ఎండీ ఎస్ఐ శీలం ప్రమోద్ రెడ్డిని ఫిర్యాదు ద్వారా వేడుకున్నారు. వరంగల్ జిల్లాకు చెందిన బైరి నరేష్ అనే వ్యక్తి అయ్యప్ప, జన్మవృత్తాంతంపై అలాగే అయ్యప్ప భక్తులపై, శ్రీరాముని భక్తులపై కించపరిచే విధంగా మాట్లాడిన మాటలపై హిందూ సమాజం మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడిన వ్యక్తులపై పిడీ కేసు నమోదు చేయాలని అయ్యప్ప భక్తుల గురుస్వామి ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి ఎస్ఐ ని కోరారు. కోటాను కోట్ల హిందువుల ఆధ్యాత్మిక భావాలను అవమానపరిచే వారేవరైనా సరే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్టీలకతీతంగా హిందూ సమాజం ఇటువంటి హిందూ వ్యతిరేక శక్తుల విధానాలను ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు గట్టు స్వామి, భూమేష్, కర్ణకంటి తిరుపతి, గంది సతీష్, మాచర్ల శ్రీధర్ గౌడ్, తమ్మనవేణి కొండయ్య, గుండోజు అంజి, పడాల అశోక్, ప్రభాకర్, శ్రీరామ్, మంద రాజు, బుర్ర ఆంజనేయులు, కట్కూరి నందు, నూనె రాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు వైద్యుల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బూర్గు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# వికలాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## -- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

**మల్యాల, ప్రభాత వార్త:**

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. మల్యాల మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన పలు గ్రామాలకు చెందిన వికలాంగులకు ట్రై సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వికలాంగుల సంక్షేమానికి పెన్షన్లతో పాటు వారికి ట్రై సైకిళ్ళను ఇతర పరికరాలను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులతో పాటు వృద్ధులకు, వితంతువులకు, చేనేత, గీత కార్మిక, ఒంటరి మహిళలకు సైతం పెన్షన్లను ప్రతినెల అందజేసి వారికి ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కంటి రెప్పలా కాపాడుకునేందుకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు సహాయం అందించడంతో పాటుగా రైతు భీమా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు, రామలింగ రెడ్డి, మధుసూదన్ రావు, మండల కో ఆప్షన్ అజారుద్దీన్, ముత్యంపేట, రాంపూర్ సర్పంచులు బద్దం తిరుపతి రెడ్డిలు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



# భక్తురాలికి సెల్‌ఫోన్‌ను అప్పగించిన ఏఎస్ఐ

**మల్యాల, ప్రభాత వార్త:**

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి దర్శనానికి వచ్చిన మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామానికి చెందిన భక్తురాలు మంజుల తన సెల్‌ఫోన్ నాలుగు రోజుల క్రితం కొండగట్టులోనే పోగొట్టుకోగా, అక్కడే విధులు నిర్వహిస్తున్న మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌కి శుక్రవారం సమాచారం అందించారు. దీంతో ఆయన తమ సిబ్బందితో గాలించగా 9వేల విలువ చేసే రియల్ మీ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని భక్తురాలు మంజులకు అప్పగించినట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# ప్రజల రక్షణ పోలీసుల విధి

## -- ప్రజలు చట్టాలకు లోబడి నడుచుకోవాలి

## -- ఏసిపి

**వీణవంక, ప్రభాత వార్త:**

ప్రజల రక్షణ పోలీసుల విధి అని, ప్రజలు చట్టాలకు లోబడి నడుచుకోవాలని హుజురాబాద్ ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ



ఆవరణలో వీణవంక పోలీస్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నీల కుమార్ అధ్యక్షతన కమ్యూనిటీ మీటింగ్ జరిగింది. దీనికి ఏసిపి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... గ్రామాల్లోని ప్రజలు, భూ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, ఆవేశాలకు దిగి గొడవలు, హత్యలు చేసుకోకూడదని అన్నారు. వాటిని కోర్టు ఆర్డర్, పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని, చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. పిల్లలు తల్లిదండ్రులు సెల్‌ఫోన్‌పై దృష్టి సారించి సైబర్ నేరాలకు గురి కాకుండా చూసుకోవాలన్నారు.

**-- ఆత్మహత్యలు చేసుకోవద్దు....**

చాలా మంది రైతులు, కూలీలు తమ సమస్యలైన భూతగదాలు, కుటుంబ సమస్యల వలన క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతూ తమ జీవితాలను కోల్పోవడమే కాక, వారి పిల్లల జీవితాలను అంధకారంలోకి నెట్టివేయడం జరుగుతుందన్నారు. సమస్యలను పరిష్కరించుకోవాలి తప్ప ఆత్మహత్యలు చేసుకోవద్దని అన్నారు.

**-- సిసి కెమెరాలు ఉపయోగం....**

మండలంలో ప్రతి గ్రామ కూడలీలో ఊరి ఎంట్రెన్స్, ఎక్సిట్



ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా సిసి కెమెరాలు ప్రతి ఇంటిలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

**-- యువత సన్మార్గంలో ప్రయాణించాలి....**

గ్రామాల్లోని యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. తీరిక సమయాల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. ఏ సమయంలోనైనా అనుమానిత వ్యక్తులను గుర్తించినట్లయితే 100 డయల్‌కు సమాచారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూల్ సిఐ సురేష్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్యతో పాటు వివిధ గ్రామాల నేతలు, పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన వెన్నెల రవి, గంగారం గ్రామానికి శ్రీధర్‌లు గతకొంత కాలం క్రితం అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం సిఎం సహయ నిధి కి దరఖాస్తు చేసుకోగా శుక్రవారం ప్రభుత్వం నుండి ఇద్దరికి 30వేల విలువ గల చెక్కులు రాగా బిజెపి హుజురాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మాజీ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, ఇప్పలపల్లి సర్పంచ్ విజయ శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డిలుబాధితులకు అందజేశారు.



## నాగోబా జాతరకు పటిష్ట ఏర్పాట్లు

### -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. వరుణ్‌రెడ్డి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త

గిరిజనుల ఆరాధ్య దైవం నాగోబా జాతరను ఘనంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జనవరి 21, 2023న నాగోబా మహా పూజతో జాతర ప్రారంభ కానున్న దృష్ట్యా ఇంద్రవెల్లి మండల కేస్లాపూర్ దర్బార్ హాల్‌లో జాతర ఏర్పాట్ల ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా నాగోబా దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో గోపురాల నిర్మాణ పనులను, తాగు నీరు, మరుగుదొడ్ల తదితర ఏర్పాట్లను పీఓ పరిశీలించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖల వారీగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచిం చారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు వమారాష్ట్ర చత్తీష్‌ఘడ్, మధ్యప్ర దేశ్, ఒడిశాల రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సంబంధిత శాఖల అధికారులు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు, మెండపల్లి, హర్కాపూర్ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. శానిటేషన్, హైపో క్లోరైడ్ ద్రావణం పిచికారి చేయడం, నిరంతరం జరగాలని పంచాయతీ అధికారులకు ఆదేశించారు. వీధి లైట్లు, హైమస్ లైట్‌లను ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలను పాటించాలని, మాస్క్, భౌతిక దూరం పాటించే విధ:గా భక్తులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీజ, ఆర్డీఓ కె. సురేష్, ఏపీఓ జనరల్ భీంరావు, డీడీ దిలీప్‌కుమార్, ఆలయ ఈఓఎం రాజమౌళి, జడ్పీటీసీ పుష్పలత, సర్పంచ్ రేణుక, ఆలయ పీఠాధిపతి వెంకటరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఓఎస్‌డీ కృష్ణయ్య, అదనపు వైద్యాధికారి మనోహర్, ఏఓ రాంబాబు పాల్గొన్నారు.



## టీపీవీఎస్ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయండి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

టీపీవీఎస్ రాష్ట్ర 2వ మహాసభలను 2023 జనవరి 29,30 తేదీలలో ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్టీయూ భవనంలో నిర్వహిస్తున్నట్లు టీపీవీఎస్ ఉయిక విష్ణు జిల్లా ఉపాధ్యక్షులు తెలిపారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులతో సమస్యలు తెలుసుకొని టీపీవీఎస్ పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా విష్ణు మాట్లాడుతూ ఈ మహాసభలకు తెలంగాణ నుంచి 3000 మంది విద్యార్థులు ఆల్ ఇండియా రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. విద్య రంగ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. గిరిజన సంస్కృతులైన గుస్సాడీ నృత్యాలు పాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. టీపీవీఎస్ విద్య రంగ సమస్యలపై పోరాడుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయడం మనందరి బాధ్యతగా భావింఇచ ఆర్థిక సహకారం అందించాలని కోరారు. వారి వెంట పూసం గణేష్ టీపీవీ ఎస్‌జిల్లా సంస్కృతి కార్యదర్శులు, మెస్రం నర్మద, జిల్లా టీపీవీఎస్ జిల్లా కన్వీనర్ పాల్గొన్నారు.



## చెక్కులను పంపిణీ చేసిన ఎంపీపీ గోవర్ధన్

జైనథ్, ప్రభాతవార్త:

శుక్రవారం జైనథ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన 38 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు మార్శెట్టి గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు సావాపురి విజయ్‌కుమార్, జైనథ్ జడ్పీటీసీ సభ్యురాలు అరుంధతి వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామ పంచాయతీల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ సరసన్ లింగా ండ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, ఎమ్మార్వో రాఘవేం ద్రరావు, సర్పంచ్ సంఘం మండల అధ్యక్షులు హోసన్న, ఎంపీటీసీల మండల అధ్యక్షులు దేవన్న, మాజీ ఎంపీపీ చంద్రయ్యలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తిరిగి మా మండలానికి డాక్టర్ వంశీకృష్ణనే పంపండి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

గత మూడు రోజుల కిందట సాధారణ బదిలీలో భాగంగా తలమడుగు మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ తలమడుగు నుంచి బేల మండలానికి నియమితులయ్యారు. కాగా డాక్టర్ వంశీకృష్ణ బదిలీపై తలమడుగు ప్రజలు నిరాశ చెందారు. మండల ప్రజలకు గిరిజన తండాలలో ఉండే ఆదివాసీ గిరిజనులకు అన్ని రకాల వైద్యాన్ని వైద్య సదుపాయాలను అందించి తలమడుగు మండల ప్రజల గుండెల్లో డాక్టర్ నిలిచారు. డాక్టర్‌ను తిరిగి పంపాలని తలమడుగు గ్రామస్తులు హిందూ ఉత్సవ సమితి, బ్లూ బీమ్ యూత్ , మాల సంక్షేమ సంఘం, ఉప్పలు సంఘాల వారు యూత్ సభ్యులు ఆధ్వర్యంలో శుక్రవారం తలమడుగు మండల తహసీల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పద్మకర్‌రెడ్డి, ప్రేమేందర్, లింగన్న, స్వామి, రాములు, ఉమ్రి ఎంపీటీసీ హనుమంతు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సేవలను వినియోగించుకోండి

### -డిపో మేజర్ కల్పన

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:** టీఎస్‌ఆర్టీసీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కల్పన అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్నూర్ గ్రామంలో ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ కల్పన మాట్లాడారు ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాల్నారు. ప్రజలను సురక్షితంగా తమ గమ్యాలను చేర్చడానికి టీఎస్‌ఆర్టీసీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జనార్ధన్, సేఫ్టీ వార్డెన్ యూసుఫ్, మెస్రం కేశవ్, పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్డుపై అయ్యప్ప స్వాములను కించపరుస్తూ వైరల్ అవుతున్న వీడియోకు నిరసనగా



స్వాములు మహేందర్‌రెడ్డి, ప్రవీణ్ గురుస్వామి, రవీందర్ రెడ్డి స్వామి, శంకర్ స్వామి, సంతోష్ స్వామి, శోభాన్‌రెడ్డి స్వామి ఆధ్వర్యంలో నేరడిగొండ మండల స్వాములు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అయ్యప్ప స్వామి వారిని హిందూ మతం, ధర్మాన్ని తులవాడిన ఆ బైర నరేష్ అనే వ్యక్తిని పట్టుకొని అతనిపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కస్తూరిబా వసతి గృహంలో నాణ్యమైన భోజనం అందించాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో పురుగుల అన్నం పెడుతున్నారన్న వార్త తెలుసుకున్న జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్



ఆ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. విద్యార్థినిలు జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్‌లకు వారు పడే బాధలను చెప్పుకున్నారు. పురుగుల అన్నం, తలుపులు లేని కిటికీలు, పడుకోవడానికి ఇబ్బందిగా ఉందని మొర పెట్టుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, బోథ్ మార్కెట్ చైర్మన్ దావుల భోజన, మోహన్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** తలమడుగు మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తలమడుగు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సైబర్ క్రైమ్ గురించి ఏఎస్సై గంగాధర్ అర్థమయ్యే విధంగా విద్యార్థులకు వివరించారు. ఆయనతో పాటు ప్రిన్సిపాల్ మాధవరావు, లెక్చరర్లు రమేశ్, సూర్యకాంత్, లింగన్న, సచిన్, కృష్ణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.



# మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గం ఇక బీసీలకే.... ?

**- సర్వేలు జరుపుతున్న బీఆర్ఎస్ పార్టీ**

**- సర్వేలో తటస్తులు, విద్యావంతులు, సింగరేని కార్మిక బిడ్డలు**

**- యువతకు అవకాశాలు**

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :*

మంచిర్యాల నియోజకవర్గ స్వరూపం పూర్తిగా మారనుందా ? ఇప్పటివరకు రెడ్డి, వెలమ సామాజిక వర్గాలకు సీట్లు ఇచ్చిన పార్టీలు రూటు మార్చనున్నాయా ? ఇక్కడ బీసీలకు టిక్కెట్లు ఇచ్చి గంపగుత్తగా వారి ఓట్లు కొల్లగొట్టాలని అన్ని పార్టీలు భావిస్తున్నాయా ? అవుననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు...

అత్యధిక బీసీ జనాభా ఉన్న నియోజకవర్గం మన మంచిర్యాల నియోజకవర్గం కాబట్టి అన్ని పార్టీలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. గడిచిన 40 ఏళ్ళలో రెడ్డి, వెలమ సామాజిక వర్గం వారు ఈ నియోజక వర్గంలో అధికార ఆధిపత్యం సాధించారు. ఇప్పటికైనా బీసీలు ఐక్యంగా ఉండి పోరాడితే ఈ నియోజకవర్గంలో బీసీ అభ్యర్థి సునాయాసంగా గెలుస్తారు. వారి పార్టీలో ఉన్న బీసీ అభ్యర్థుల కోసం సర్వే చేయిస్తూ వీరితో పాటు రాజకీయాలకు సంబంధం లేనివారు, విద్యావంతులు మరియు తటస్థుల పేర్లను కూడా పరిశీలనలోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ముఖ్యంగా తటస్థులలో విద్యాసంస్థల నుండి ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు మరియు ప్రముఖ ఈఎన్‌టీ డాక్టర్ పి. రమణ పేర్లను ఎక్కువ రాజకీయ పార్టీలు పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం...

**విద్యారంగం నుండి..**

రాపోలు విష్ణువర్ధన్ రావు ప్రస్తుతం మంచిర్యాలలో ఓ ప్రైవేట్ విద్యాసంస్థను నిర్వహిస్తున్నారు. యువకులు, విద్యావంతులు, మేధావులు ఎన్నికల బరిలో నిలిచి గెలిచినప్పుడే మార్పు సాధ్యమని నమ్మిక వ్యక్తి. గత 25 సంవత్సరాలుగా పలు ప్రైవేట్ డిగ్రీ జూనియర్ కళాశాలలో మరియు వివిధ పాఠశాలలో పనిచేసి కొన్ని వేల మంది విద్యార్థులు మరియు వారి కుటుంబాల అభిమానం పొందిన వ్యక్తిగా, గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రైవేట్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షునిగా, ప్రైవేట్ జూనియర్ కళాశాలల సంఘం జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షునిగా మరియు ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ జిల్లా కన్వీనర్‌గా, క్రీడా రంగంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా, జిల్లా చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. కరోనా సమయంలో ఎంతో మంది ప్రైవేట్ ఉపాధ్యాయులకు, నిరుద్యోగులకు సరుకులు పంచి వారికి చేదోడు వాదోడుగా నిలిచారు.

2018 అసెంబ్లీ ఎలక్షన్‌లలో తమ పార్టీ తరఫున నిలిపేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నించినట్టు ప్రముఖ వార్తాపత్రికల్లో ప్రచారం కూడా జరిగింది. పలు పార్టీలు విష్ణువర్ధన్‌రావును సంప్రదించినట్టుగా సమాచారం. రాపోలు





అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇస్తే విద్యారంగం, సింగరేణి కార్మిక, 40 సంవత్సరాల నుండి జీవించడం వలన, బీసీ సామాజిక వర్గ వ్యక్తి కావడం, క్రీడా రంగంతో అనుబంధం ఉండడం వలన ఓట్లు రాబట్టవచ్చని అన్ని రాజకీయ పార్టీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. మంచిర్యాల జిల్లాలోని అధినేతలు, ఉపాధ్యాయులు, కోల్‌బెల్ట్ వాసులు విష్ణువర్ధన్‌రావుకు

టికెట్ ఇస్తే మేమందరం కలిసి గెలిపించుకుంటామని ఒక మెమోరాండం తయారుచేసి త్వరలో అన్ని రాజకీయ పార్టీలను కలిసే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం.

**వైద్య రంగం నుండి...**

డాక్టర్ పూజారి రమణ సౌమ్యుడు ఈఎన్‌టి డాక్టర్‌గా మంచిర్యాలలో వైద్య రంగంలో గత 30 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్నారు. ఈయన బిసి సామాజిక వర్గంలో (పురగిరి క్షత్రియ) పెరిక కులస్తుడు. అత్యధిక ఓట్లు పెరిక కులస్తులవే. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా మరియు తెలంగాణ ఈఎన్‌టి సర్జన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జూనియర్ చాంబర్స్ ఇంటర్నేషనల్ (జేసీఐ) ఫౌండర్ ప్రెసిడెంట్‌గా చాలా ఐడి ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. గతంలో లయన్స్ క్లబ్ ద్వారా చాలా హెల్త్ కార్యక్రమాలు చేశారు. అందరూ కూడా డాక్టర్ రమణ టికెట్ గురించి ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం.

వీరిద్దరిలో ఎవరు మంచిర్యాల నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైనా విద్యావంతులు, సేవాభావం కలిగిన వ్యక్తులు కావడం వలన నియోజకవర్గంలో అభివృద్ధి జరిగి నియోజక వర్గానికి మహర్దశ వస్తుందని నియోజక వర్గ ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. బీసీలు ఒక్కటైతే రాజ్యాధికారం వీరిదే అంటున్నారు.

# ఆదర్శంగా ఉద్యానవన కేంద్రం

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి**

*ఉట్నూర్, ప్రభాతవార్త:*

గిరి రైతులకు ఆదర్శంగా ఉద్యాన వన కేంద్రాన్ని తీర్చిదిద్దాలని ఐటీడీఏ పీఓ కె. వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉట్నూర్‌లోని ఐటీడీఏ ఉద్యాన వన నర్సరీ, శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి, జామ మొక్కలను నాటారు. అనంతరం వివిధ కూరగాయాల పంటలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ గిరిజన ప్రాంత రైతులు లాభసాటి పంటలు సాగు చేసి అభివృద్ధి సాధించేలా ఉద్యానవన కేంద్రం ద్వారా శిక్షణలు అందించాలని అన్నారు. నర్సరీలో పండించిన అధిక లాభాలు వచ్చే పంటలపై గిరిజన రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమాలను చేపట్టాలని, వారి ఆర్థిక అభివృద్ధికి ఐటీడీఏ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఓఎస్‌డీ కృష్ణయ్య, ఉద్యానవన శాఖ అధికారి సుదీర్, పాల్గొన్నారు.



# కొత్తసంవత్సర వేడుకల్లో పోలీసుల సూచనలు పాటించాలి

**- జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నూతన సంవత్సర వేడుకల్లో పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ మట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం సేవించి రోడ్లపై వాహనాలను నడుపవద్దని తెలిపారు. లా అండ్ ఆర్డర్ ప్రకారం పోలీసులు ముందుజాగ్రత్తగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయనున్నారన్నారు. ట్రాఫిక్ నియమాలను ప్రతీ ఒక్కరు తప్పకుండా పాటించాలని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్ల సమీపంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే అవకాశం ఉన్నందున ప్రతీ వాహనదారుడు తూచా తప్పకుండా ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. ప్రధాన జంక్షన్లలో డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రత్యేక పోలీసుబృందాలు తనిఖీలు చేపట్టనున్నారని తెలిపారు. తమ తమ కుటుంబ సభ్యులతో ఇంటివద్దే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ మాస్కు ధరించి, భౌతికదూరం పాటించాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, వారి తల్లితండ్రులు వారికి వాహనాలు ఇవ్వవద్దన్నారు. ఒకవేళ పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్‌లను తీసివేసి వాహనాలు నడపడం వల్ల, శబ్దకాలుష్యం చేస్తూ ఇతరులకు ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.







# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

వ్యాపారులు తమ దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని



సీఐ సైదారావ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దుకాణాలలో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎస్సై డి సునీల్, వ్యాపారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకులు పెరిగితేనే అదనపు ట్రిప్పులు

**- ఆర్టీసీ డిఎం సాయన్న**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకులు పెరిగినట్లయితే అదనపు ట్రిప్పులు వేస్తామని నిర్మల్ జిల్లా ఆర్టీసీ డిఎం సాయన్న తెలిపారు. ఈ సందర్భంగా దిలావర్‌పూర్ మండలంలోని కంజర్ గ్రామంలో నిర్మల్ డిపో ఆధ్వర్యంలో ప్రజలవద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బన్స్ పెల్లి, కంజర్ గ్రామాలకు రోజు 9 ట్రిప్పులు బస్సులు నడుపుతున్నామని, 70



మంది విద్యార్థులకు బస్‌పాస్‌లు, 42 మంది దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లను కూడా అందజేశామని అన్నారు. కానీ బస్‌పాస్‌లు ఉన్నవారే బస్సు ఎక్కుతున్నారని, మిగతా ప్రయాణీకులు ఆటోలను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఇకనైనా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని, ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితమని పేర్కొన్నారు. పెళ్లిళ్లకు, శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన బస్సులు ఇస్తున్నామని, ఆర్టీసీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఐ జి.ఆనంద్‌రెడ్డి, సిస్టం సూపర్‌వైజర్ టి.వి.రమణ, సర్పంచ్ మధుసూదన్, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిల్స్ రాకుంటే జిల్లా సర్పంచ్‌ల మూకుమ్మడి రాజీనామాలు



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు చేపట్టిన పనులకు బిల్లులు జనవరి 3వ తేదిలోపు రాకుంటే సర్పంచ్‌లమందరం మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజు నిర్మల్ పట్టణంలోని ఐబిలో ఏర్పాటుచేసిన సర్పంచ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి ఎస్ఎఫ్‌సి నిధులను ప్రతీనెల ఇవ్వడంలేదని, కేంద్ర ప్రభుత్వం ఐఎఫ్ఎస్సీ నిధులు ఇవ్వడంలేదనే కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వకపోవడం సర్పంచ్‌లపై కక్షసాధింపు చర్య సరైంది కాదన్నారు. గ్రామ స్వరాజ్యమంటే నిధులు ఇవ్వకపోవడమే గ్రామ స్వరాజ్యమా అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. సర్పంచ్‌లు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఎద్దేవచేశారు. సర్పంచ్‌ల మందరం మూకుమ్మడిగా రాజీ నామాలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా పోరాటంచేస్తామని హెచ్చరించారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి 3వ తేదిలోపు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, దిలావర్‌పూర్ సర్పంచ్ వీరేష్ కుమార్, జిల్లాలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పిఎంఈజిపి పథకం ద్వారా ఔత్సాహిక యువతీయువకులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం.హరనాథ్**

*మంచిర్యాల, ప్రతినిధి, ప్రభాతవార్త :*



ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకాన్ని జిల్లాలోని ఔత్సాహిక యువతీయువకులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ ఎం. హరనాథ్ ఒక ప్రకనటలో తెలిపారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో యువతీయువకులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సులో ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం విధి విధానాలు, పథకం వివరాలను కూలంకుషంగా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ పథకంపై యువతకు గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. శేషాద్రి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహిపాల్‌రెడ్డి, ఆర్ఎస్ఈటిఐ సంచాలకులు లక్ష్మణ్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అభ్యంతరాలకు జనరి 2,3 తేదిలలో వార్డు సభలు

*నిర్మల్, ప్రభాతవార్త :*

నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్, నాగనాయిపేట్, కౌట్ల కె యందు నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులకై లబ్ధిదారుల ఎంపిక కొరకు సెప్టెంబర్ 2020లో అర్హులైన వారి నుంచి దరఖాస్తులను సమర్పించాలని గతంలో ప్రకటన జారీ చేయడం జరిగిందని, తదానుగుణంగా డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుకై దరఖాస్తులు సమర్పించగా అదులో నుంచి వివిధ దశలలో తహసిల్దార్ల ద్వారా పరిశీలన చేయబడగా తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ హైదరాబాద్ వారి సహకారంతో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి లబ్ధిదారుల జాబితా ఫైనల్ చేయబడిందన్నారు. ఇట్టి జాబితాలో అర్హులైన వారిలో ఏమైన అభ్యంతరాలు ఉంటే వచ్చే సోమ,మంగళవారం 2,3వ తేదిలలో రెండు రోజులు వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి వార్డుసభలో తమ అభ్యంతరాలను తెలుపవల్సిందిగా మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, డిసివో శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులై ఉండి ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు వచ్చేనెల జనవరి 2,3వ తేదిలలో సోమ,మంగళవారం నిర్వహించు పట్టణంలోని వార్డు సభల యందు తమ దరఖాస్తులను సమర్పించాలని ఒక ప్రకనటలో తెలిపారు.

## యువతి అదృశ్యం

*నిర్మల్, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువతీ సూర్యవంశీ శృతిలయ రాత్రి 2గంటల సమయం నుంచి కనబడడం లేదని, యువతీ తల్లి అనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భైంసారూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## అంబేద్కర్ చౌక్ వద్ద రైతన్నల రాస్తారోకో

**కలెక్టరేట్ వద్ద పోలీసుల బందోబస్తు**

**మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్**

**- కదం తొక్కిన రైతన్నలు**

**- పత్తికి గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్**

**- జాతీయ రహదారిపై ధర్నా**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*



పండించిన పత్తికి గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ పత్తి రైతన్నలు కదం తొక్కారు. శుక్రవారం కొమురంభీం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. జిల్లా రైతు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రైతులు ఆసిఫాబాద్ ఛత్రపతి శివాజీ భవనం నుండి ప్రారంభమైన రైతు ర్యాలీ పలు వీధుల గుండా అంబేద్కర్‌చౌక్ వద్దకు చేరుకున్నారు. అనంతరం రహదారిపై భైటాయించి రాస్తారోకో నిర్వహించారు. దీనికి అన్ని కుల రైతు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... పత్తి ధర తగ్గుతుందని, దిగుబడి తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాలుకు 7500 మాత్రమే ఉందని, ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. సీసీఐ మద్దతు ధర క్వింటాలుకు 12 నుండి 15 వేల వరకు పెంచాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వాల దృష్టికి తీసుకవెళతానని, చర్చలు జరిపి ధర పెంచడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అద్యక్షుడు డా॥ రమేష్, రైతు సంఘం నాయకులు కర్ణాతం చంద్రయ్య, గడ్డల సురేష్, గాజుల జక్కయ్య, మిట్ట తిరుపతి, మనిగొండ వెంకటేశం, బట్టుపల్లి జయరాం, హెవీరే ప్రవీణ్, ఉప్పరి ప్రభాకర్, కేశవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కిరాల విశ్వప్రసాద్, మరసుకొల్ల సరస్వతి, జిల్లాలోని పలు మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్‌ట్రీల విద్యార్థుల విజ్ఞాన యాత్ర

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు విజ్ఞాన యాత్రలు ఎంతగానే ఉపయోగపడుతాయని పాఠశాల చైర్మన్ రమణరావు అన్నారు. నగరంలోని భగవతి, ఆర్విన్‌ట్రీ పాఠశాలల విద్యార్థులు గురువారం హైదరాబాద్‌లోని వండర్‌లాపార్కును సందర్శించినట్లు రమణరావు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకోవాడానికి ఈ విజ్ఞాన యాత్రలు ఎంతగానో ఉపయోగపడుతాయని డైరెక్టర్ విజయ లక్ష్మి పేర్కొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చెయ్యాలి

**- ఏ.ఐ.ఎస్.బి. మంచిర్యాల జిల్లా కార్యదర్శి అల్లిసాగర్ యాదవ్**

*బెల్లంపల్లి, ప్రభాతవార్త :*




బెల్లంపల్లిలో పట్టణంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో అకిలభారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్‌బి మంచిర్యాల్ జిల్లా కార్యదర్శి అల్లిసాగర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందని సరైన సౌకర్యాలు కల్పించడం లేదని, ప్రజాప్రతినిధులకు మాత్రం జీతాలు పెంచుతున్నారే తప్ప విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచడం లేదని, కరెంట్, వాటర్ సమస్యలు పక్క భవనాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్నారని వెంటనే విద్యారంగ సమస్యల్ని పరిష్కరించాలని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రగతి భవన్ ముట్టడి చేపడుతామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని, ఏఐఎస్‌బి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముందు ఆమరణ నిరాహార దీక్షను చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, బియ్యాల ప్రశాంత్, మనోహర్, రాకేష్, అవినాష్, అఖిల్, నితీష్, ప్రేంసాయి తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

*లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త :*



మండలంలో లక్ష్మిపూర్‌కు చెందిన సురమల్ల సురేష్ (24) యువకుడు గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు శుక్రవారం సాయంత్రం ఎస్ఐ ఎస్.లక్ష్మణ్ తెలిపారు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుని భార్య గత 14 నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అప్పటి నుండి తీవ్ర మనస్థాపం చెంది దిగులుగా ఉండేవాడన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులకు అప్పుడప్పుడు తన భార్య చనిపోయిందని తాను కూడా చనిపోతానని అంటూ ఉంటే కుటుంబీకులు నచ్చజెప్పి ఓదార్చేవారని తెలిపారు. ఈ నెల 29న రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో రాత్రి 10 గంటలకు ఇంటి వెనుకాలకు వెళ్ళి గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఇంట్లోకి రావడంతో వాసన గమనించిన తన తమ్ముడు వెంటనే ఇంట్లో వాళ్ళకు చెప్పి కారులో లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలిస్తుండగా రాత్రి 11:30 గంటలకు మార్గమద్యలో చనిపోయాడన్నారు. మృతుడి తండ్రి యేసుదాసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి : డిఎల్పీవో

*ముధోల్, ప్రభాతవార్త :*



గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని డివిజనల్ పంచాయతీ అధికారి (డిఎస్పీవో) శివకృష్ణ అన్నారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలో పర్యటించి పలు పారిశుద్య పనుల పురో గతిని పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో తడిచెత్త, పొడిచెత్త సేకరణ, రోడ్లను శుభ్రపర్చడం, నిల్వ ఉన్న మురికి నీటి తొలగింపు పనులు, కాలనీల్లో చెత్త చెదారాన్ని సేకరించాలని సూచించారు. ప్రతీ ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# పనుల్లో జాప్యం జరగకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

**- రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ - కార్పొరేషన్ 11వ సాధారణ సమావేశం**

**- సింగరేణి బ్లాస్టింగ్‌లను వ్యతిరేకిస్తూ కార్పొరేటర్ నిరసన**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అధికారులను ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాల యంలోని కౌన్సెల్ హాల్‌లో పాలక వర్గ 11వ సాధారణ సమావేశం మేయర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో 130 అంశాలు ప్రవేశ పెట్టగా ఆమోదం పొందాయి. రాబోయే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో అంఛనాలు ప్రవేశ పెట్టడానికి, ఎన్నికల కోడ్‌తో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా కొనసాగాడానికి ఈ సమావేశంలో డివిజన్లలో కొత్త పనుల ప్రతిపాదనలను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. అందరికీ ఈ సందర్భంగా మేయర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అఇసేక్ రావు, కమీషనర్ బి.సుమణ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధి కారులున్నారు.






**సింగరేణి బ్లాస్టింగ్‌లను వ్యతిరేకిస్తూ కార్పొరేటర్ నిరసన...**

ఒసిపి 5 బ్లాస్టింగ్‌లతో 11వ డివిజన్లతో పాటు చుట్టూ 10 డివి జన్లలో భూకంపాన్ని తలపించే విధంగా ఉంటు ందని, దీంతో ప్రజలు భయాందో ళనకు గురవు తున్నారని కౌన్సెల్ సమా వేశంలో 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ నిరసన తెలిపారు. ఆమెతో పాటు కాంగ్రెస్ కార్పొ రేటర్లు నగునూరి సుమల తరాజు, ఎండి.ముస్తాఫా నిరసనలో పాల్గొ న్నారు. ఇచ్చిన హామీని మరిచి భారీ బ్లాస్టింగ్‌లు జరుపు తున్నారని , దీనిపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే పొల్యూ షన్ కంట్రోల్ బోర్డు, హైకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను సంప్రదిస్తామని హెచ్చ రించారు.

## ప్రశాంతంగా డిసెంబర్ 31 వేడుకలు జరుపుకోవాలి

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*

కమాన్‌పూర్ మండలంలో ప్రశాంతంగా డిసెంబర్ 31 వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ షేక్ మస్తాన్ ఒక ప్రకటనలో సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని, తాగి వాహనాలు నడిపవద్దని, డిజెలు, సౌండ్‌లతో ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*

పట్టణంలోని ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ పథకం కింద లబ్దిదారులకు చెక్కులు మంజూరీగా కాగా వాటిని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్‌ల ఆధ్వర్యంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ద్వారా 28 కళ్యాణలక్ష్మీ, 11షాదీ ముబాకర్ చెక్కులను లబ్దిదారులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మండలాధ్యక్షులు దారిశెట్టి రాజేష్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



సావిత్రి బాయి పూలే 192వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కమాన్‌పూర్ మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో, ప్రభుత్వ కాలేజీలోని విద్యార్థులకు మహిళల హక్కుల సాధనకై సావిత్రి బాయి పూలే పోషించిన పాత్రపై పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలను నిర్వహించారు. భారత దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, స్త్రీ వాద ఉద్యమ మార్గదర్శకులు సావిత్రి బాయి పూలేపై పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నారని కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత, మండల మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరీ తెలిపారు. ఈ సందర్భంగా ఈ పోటీలను వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కమాన్‌పూర్ గ్రామ మహిళా అధ్యక్షురాలు గుర్రం కవిత, మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, గడప క్రిష్ణమూర్తి, నీల రాజయ్య, పిట్టల స్వామి, మల్యాల భాస్కర్, సాన సురేష్‌లతోపాటు తదితరులున్నారు.

# జ్యోతిష్య పరిజ్ఞానంలో విజయసారథికి డాక్టరేట్ ఆనందనీయం

**విజయసారథి దంపతులకు సెంటీనరీకాలనీ వాసుల ఘన సన్మానం**

*రామగిరి, డిసెంబర్30, ప్రభాతవార్త*

మండలంలోని సెంటీనరీకాలనీకి చెందిన సముద్రాల విజయసారథికి జ్యోతిష్య పరిజ్ఞానంలో గత ఆదివారం డాక్టరేట్ అవార్డు రావడం ఆనందనీయమని, ఈసందర్భంగా సముద్రాల విజయసారది-మాధిఫి దంపతులకు స్థానిక ఎంపిటీసీ కొప్పుల గణపతి ఆధ్వర్యంలో సెంటీనరీకాలనీ వాసులు, షాపింగ్‌మాల్ నిర్వహుకులు శుక్రవారం ఘన శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా పలువురు ఆయన సేవలను వివరించారు. తెలంగాణ బ్రహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర కోశాధికారిగా కొనసాగుతున్నారు. అదే విధంగా ఆయన సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి1 భద్రకాళి ఆలయంలో ప్రధాన అర్చకులుగా గత కొన్నే ఏళ్ళుగా సేవలు చేస్తున్నారని అన్నారు. ఈక్రమంలో ఆలయం ఆవరణలో గోశాల ఏర్పాటులో, నాగదేవత మండపం, నవగ్రహాల మండపం, ఆలయం సుందరీకరణలో, ఆయన కృషి వివరించలేనిదని అన్నారు. సింగరేణి సంస్థలో ఉత్పత్తి లక్ష్యం రక్షణలతో చేరుతూ అబివృద్ధి చెందాలని ప్రత్యేక హోమాలు చేస్తున్నారని అన్నారు. వారికి కోర్కిక తెలంగాణ రాష్ట్రం ఆవతరించాలని రోరుతు అమ్మవారి వద్ద ప్రత్యేకపూజలు చేశారని అన్నారు. ఆయన రాష్ట్ర పోరాటంలోని పాల్గొన్న కార్మికులకు, పలువురికి నిత్యం ప్రసాదాన్ని అందించి తెలంగాణ పోరాటంలో తన కృషిని చాటుకున్నారని అన్నారు. చేసి మానవత్వం చాటుకున్నారని ఆయన గుర్తించి పలువురు వివరించి ఆయన చేసిన సేవలకు గుర్తుగా డాక్టరేట్ అవార్డు రావడం ఆనందనీయమని ఈసందర్భంగా పండుగ వతావరణం తలపించేలా విజయసారది-మాధిఫి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తుమ్మ మాధుసుధన్, జిల్లా కార్యదర్శి కొలిపాక సారయ్య, పలువురు సెంటీనరీకాలనీ వాసులు, షాపింగ్‌మాల్ నిర్వహుకులు ఆకుల నారాయణ, సుధాకర్, రౌతు శివ పటేల్, స్థానిక మాజీ ఎంపిటీసీ మూల్మూరి శ్రీనివాస్ ఆరేళ్ళి కొమురయ్యగౌడ్, కల్వచర్ల మాజీ సర్పంచ్ ఆశోక్, దూడం కుమార్‌స్వామి, సంపత్‌గౌడ్, సూరం రాజమౌళి, సదానందం, కాంగ్రేస్ నాయకులు కాట సత్యం, కండే పోషం, బండారి సదానందం, ముస్యాల శ్రీనివాస్, పబ్బతి రాధ, దాసరి శివగౌడ్, మల్లీశ్వరి, పెద్దోల ఐలయ్య, తిరుమల్‌రావు, ఐఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, తదితరులున్నారు.



## కలెక్టర్‌తో చర్చించిన సింగరేణి ఆర్జీ 2 జిఎం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణతో సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం చర్చించారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ విస్తరణలో భాగంగా భూసేకరణ జరిగిన పెద్దంపేట గ్రామంలోని ఉన్నత పాఠశాల, దేవాలయాల తరలింపు గురించి కార్యచరణ, గ్రామాన్ని సింగరేణి యాజమాన్యం స్వాధీనం చేసుకునేందుకు కావాల్సిన ఏర్పాట్లు, అవరోధాలపై చర్చించారు. ఓసిపి 3 విస్తరణ దృష్ట్యా గ్రామాన్ని త్వరితగతిన ఖాళీ చేసి సింగరేణి యాజమాన్యానికి అప్పగించాలని జిఎం కోరారు. అందుకోసం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. సింగరేణి భూసేకరణ చేసిన భూమి వివరాలు, ధరణి పోర్టల్‌లో మ్యూటేషన్ చేయాల్సిందిగా సింగరేణి అధికారులు కోరారు. సమావేశంలో సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, డిప్యూటీ మెనేజర్ సురేష్ బాబు తదితరులున్నారు.

## భైరి నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

*కరీంనగర్,ప్రభాతవార్త:*

అయ్యప్ప జన్మవృత్తాంతపై,అయ్యప్ప భక్తుల గురించి కించ పరిచే విధంగా మాట్లాడినా భైరి నరేష్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అయ్యప్ప సేవా సమితి బాధ్యుడు పరమేశ్వర్ డిమాండ్ చేశారు.శుక్రవారం కరీంనగర్‌లోని సిపి క్యాంప్ ఆఫీస్ వెళ్లి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ హిందూ సమాజం మనోబావలను దెబ్బ తీసే విధంగా మాట్లాడినా వారిని సహించేదే లేదన్నారు.హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడినా వరంగల్ జిల్లాకు చెందిన భైరి నరేష్‌పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.భైరి నరేష్ వాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు.భైరీ నరేష్ వెంటనే క్షమాపణలు చెప్పకపోతే,రాష్ట్రా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గడప నాగరాజ్,రవీందర్,సాయన్న,వీరేశం,తదితరులు పాల్గొన్నారు.

## నడవలేని 'నాగరాణి'కి నాయకుల అండ..

**-వైద్యసేవలందించేందుకు ముందుకు వచ్చిన బీజేపీ నాయకులు**

**-ప్రతిమ ఆస్పత్రికి తరలింపు**

**-'వార్త' కథనానికి స్పందన**

*కోనరావుపేట,ప్రభాతవార్త*



నడవలేని నాగరాణికి నాయకుల అండ దొరికింది. మంచం పట్టిన నాగరాణికి వైద్య ఖర్చులు అన్ని తామే భరిస్తా మని భరోసా ఇవ్వడంతో పాటు చందాలు పోగు చేసుకోని ప్రస్తుత ఖర్చులు అందజేశారు. ప్రైవేట్ అంబులెన్స్‌లో కరీంనగర్ లోని ప్రతిమా ఆస్పత్రికి తరలించి, వారి మానవత్వాని చాటుకున్నారు. కోనరావుపేట మండలం మర్తన్‌పేట గ్రామానికి చెందిన కక్కుట్ల పద్మ-శ్రీనివాస్‌ల పెద్ద కూతురైనా నాగరాణికి అండగా మండల బీజేపీ నాయకులు ముందుకు వచ్చారు. మంచం పట్టిన నాగరాణి తిరిగి నడిచే వరకు తాము బాధ్యత తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు ముందుకు రావడంతో తోటి బీజేపీ నాయకులు సైతం తమ వంతు సాయంగా ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం 'వార్త' దినపత్రికలో వచ్చిన 'నడవలేని నాగరాణి' అనే కథనానికి స్పందించిన నాయకులు నాగరాణి వైద్య సేవలందించేందుకు ముందుకు వచ్చారు. వెంటనే స్పందించి నాగరాణిని ప్రతిమ ఆస్పత్రికి తరలించి వైద్య సేవలందిస్తున్నారు. ప్రస్తుత ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. ఇక్కడ నాయకులు మిర్యాల్‌కార్ బాలాజీ,రామచంద్రం,తిరుపతిగౌడ్, దేవరాజు, తిరుపతి,రవి,రాజేందర్‌రెడ్డి, కోల శ్రీనివాస్,బోనాల శ్రీనివాస్, అంజనేయులు,పవన్,బాలకృష్ణలు ఉన్నారు.

# నూతన సంవత్సర వేడుకులు ప్రశాంతంగా జరుపుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ముందస్తు పకడ్బంది చర్యలను తీసుకుంటున్నామని పేర్కొన్నారు.31 శనివారం (నేడు) ఉదయం నుండి ఆదివారం ఉదయం వరకు డ్రంక్ అండ్ డ్రైవ్,ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇచ్చే,వాహనదారులపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.విచ్చలవిడిగా రోడ్ల పైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.కేసులపాలై యువత జీవితాలను పాడుచేసుకోవద్దని సూచించారు.మహిళలు,యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై వెంటనే చర్యలు తీసుకుంటమన్నారు.పోకిరీల ఆటలకు చెక్ పెట్టేందుకు అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామన్నారు.నూతన సంవత్సర వేడుకల్ల సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందిచాలని కోరారు.31 రాత్రి నుంచి జనవరి 1వ తేది ఉదయం 6గంటల వరకు కరీంనగర్‌లో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయని అన్నారు.భారీ వాహనాలను నగరంలోకి అనుమతించబోమని తెలిపారు.కమిషనరేట్ వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను చిత్రికరించేందుకు 50వీడియో, చిత్రికరణ బృందాలు,డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. నిర్లక్షంగా వాహ నాలు నడిపే వారితో



పాటు రోడ్డు నియమ, నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్ల పైన మారణా యుధాలతో సంచరించడం, సౌండ్స్ సిస్టమ్ పెట్టి నృత్యాలు చేయడం పూర్తిగా నిషిద్దమని స్పష్టం చేశారు.శాంతి భద్రతలకు విఘాతం కల్గించేవారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటమన్నారు. కోవిడ్ వ్యాప్తి జరగకుండా ప్రజలందరు నిబంధనలు పాటిస్తూ,వారి కుటుంబ సభ్యలతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని సూచించారు.24 గంటలు పోలీస్ బృందాలు తనిఖీలు చేస్తూ,పెట్రోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నమని అన్నారు.ప్రజలందరు పూర్తిగా పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఎంపీ అరవింద్‌కు ఘన స్వాగతం



**కోరుట్ల, ప్రభాతవార్త:** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా పట్టణ శివారులోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సురభి నవీన్ ఆధ్వర్యంలో నిర్వమించే స్వర్గీయ అటల్ బిహార్ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ క్యాలేండర్‌ను ఎంపీ అరవింద్‌చే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్, ఇల్లెందుల శ్రీనివాస్, సుదవేని మహేష్, మొలుమూరి రాజమురళి, పోతుగంటి శ్రీనివాస్, కౌన్సిలర్లు పెండెం గణేష్, మాడవేని నరేష్, పంచిరి విజయ్, రమేష్, దాసరి రాజశేఖర్, తిరుమల వాసు, శ్రీనివాస్, అశోక్, రంజిత్, రమేష్, రాజేందర్, శ్రీనివాస్, సాయిచంద్, ప్రవీణ్‌సింగ్, సాగర్, రాజశేఖర్, శ్రీనివాస్, సంతోష్ , నవీన్, అమ్ము, రమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో సహాయం చేసే గుణం ఉండాలి

### విద్యార్థులకు ఉచిత విద్యకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం అభినందనీయం

### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరిలో సహాయం చేసే గుణం ఉండాలని అప్పుడే తమతో పాటు ఇతరులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం మల్లేషం ఐఎఎస్,ఐపిఎస్ అకాడమీ స్టడీ సర్కిల్ హాల్‌ను ఎంపి అర్వింద్ ప్రారంభించారు.అనంతరం అకాడమీ స్టడీ సర్కిల్ నిర్వాహకులు ఎంపి అర్వింద్‌ను శాలువాతో సన్మానించారు. ఎంపి అరవింద్ మాట్లాడుతూ కోచింగ్ అకాడమీ స్థాపించిన మల్లేషంకు ధన్యవాదాలు తెలుపుతున్నానని,సాదీలో ఉంటూ ఈ ప్రాంత విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమం ఆయన తపనని హర్షిస్తున్నానని, మల్లేషం వలె ప్రతి ఒక్కరు వారు చేసే వృత్తిలో సహాయం కానీ, అనాథలకు బీదలకు వృద్దులకు ఏదో రకంగా సాయం అందిచాలని అప్పుడే వారు చేసే పనిలో సంతృప్తి ఉంటుందని సహాయం చేసినప్పుడు మనకు ఏ రూపంలో ఏదో విధంగా మనకు మన కుటుంబానికి సహాయం అందుతుందని అందుకే ప్రతి ఒక్కరు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని ఎంపి అర్వింద్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్‌రెడ్డి,బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, నలువల తిరుపతి, కొక్కు గంగాధర్, వీరభత్తిని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ప్రాథమిక స్థాయిలో బలోపేతం చేసేందుకే ఎఫ్ఎల్ఎన్

### - జిల్లా విద్యాశాఖాధికారి మాధవి



**పాలకుర్తి, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను ప్రాథమిక స్థాయిలో బలోపేతం చేసేందుకే ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందని జిల్లా విద్యాశాఖాధికారి మాధవి తెలిపారు. పాలకుర్తి మండలంలోని బసంతనగర్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయుల ఎఫ్ఎల్ఎన్, టిఎల్ఎం మేళా శుక్రవారం రెండవ రోజు పెద్దపల్లి డిఇఒ మాధవి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటిరీయల్స్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి మండలంలోని ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తితో రెండు రోజులుగా సుమారు వందకు పైగా టీచింగ్ లెర్నింగ్ మెటిరీయల్‌లను తయారు చేయడం అభినందనీయమని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ సౌకర్యాలు కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని అన్నారు. రెండు రోజులు జరిగిన కార్యక్రమంలో మండలంలోని 20 మెటిరీయల్స్‌ను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులకు మెమోంటోలు, ప్రశంసా పత్రాలు అందించారు. టిఎల్ఎం మేళాకు ఆర్థికంగా సహకరించిన జిడినగర్ సర్పంచ్, కేశోరాం కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షుడు సూర సమ్మయ్యను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పిటిసి కందుల సంధ్యారాణి, సర్పంచ్ సూర సమ్మయ్య, ఎంఇఒ దాసరి లక్ష్మి, మండల నోడల్ అధికారి జింక మల్లేశం, క్లస్టర్ అధికారులు ఈ.మాధురి, ఎం.శ్రీనివాస్, ఆర్‌పిలు, విద్యా సాగర్, రవీందర్ రెడ్డి, కన్నూరి ఆనంద రావు, సిఆర్‌పిలు సతీష్, జ్యోతి తదితరులున్నారు.

## బీసీ విద్యార్థుల ఫీజులు వెంటనే విడుదల చేయాలి

### నిజామాబాద్ ఎంపి అర్వింద్‌కు వినతిపత్రం అందజేసిన బీసీ నాయకులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిసి విద్యార్థుల ఫీజులు వెంటనే విడుదల చేయాలని నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌కు జగిత్యాల బిసి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.బిజెపి నిజాంబాద్ పార్లమెంటు సభ్యులు,ఇండియా స్పైసెస్ బోర్డు సభ్యులు,ధర్మపురి అరవింద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన బిసి సంక్షేమ సంఘం నాయకులు.శుక్రవారం రోజున బిజెపి నిజాంబాద్ పార్లమెంటు సభ్యులు,ఇండియా స్పైసెస్ బోర్డు సభ్యులు,ధర్మపురి అరవింద్‌ను జగిత్యాల పర్యటనలో భాగంగా వారిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థుల బోధన రుసుములు వెంటనే విడుదల చేయాలని జగిత్యాల జిల్లా బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ అన్నారు.బిసి విద్యార్థుల రెండు సంవత్సరముల ఫీజులు,బిసి విద్యార్థులకు రావలసిన పథకాలకి వెంటనే నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఈరోజు బిజెపి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు,ఇండియా స్పైసెస్ బోర్డు సభ్యులు,ధర్మపురి అరవింద్‌ను కలిసిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని బిసి విద్యార్థులు సకాలంలో ఫీజులు స్కాలర్ షిప్‌లు అందక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి రావలసిన పెండింగ్ ఫీజులు స్కాలర్‌షిప్‌లు వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.కావున రాష్ట్ర సర్కార్ బిసి విద్యార్థులకు సకాలంలో పెండింగ్ ఫీజులు,స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని బిసి నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జీకూరి శ్రీహరి,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్,బిసి నాయకులు తిరుపురం శ్రావణ్‌కుమార్,సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు గుంటి గంగారాం,జిల్లా యువజన సంఘం కార్యదర్శి సిరిపురం శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి

### - బిజెపి నేత మురళీధర్ రావు

**కరీంనగర్,ప్రభాతవార్త:** దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ(బిజెపి) అని,బిజెపి సీనియర్ నేత,మధ్యప్రదేశ్ ఇచ్చార్జి మురళీధర్ రావు అన్నారు.నేషన్ ఫస్ట్, పార్టీ నెక్ట్స్, సెల్ఫ్ లాస్ట్ విధానం బిజెపి పార్టీదని పేర్కొన్నారు.శుక్రవారం నగరంలోని ఆర్టిసి వర్క్ షాప్ సమిపంలోని పద్మశాలి భవన్‌లో నిర్వహించిన,కరీంనగర్ జిల్లా బిజెపి మోర్చాల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు.2014 సంవత్సరంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం భారతదేశం దిశ,దశ మార్చడానికి,దేశ పురోగతి కోసం ఎన్నో సంస్కరణలు,చారిత్రక నిర్ణయాలు తీసుకుందని అన్నారు.పార్టీ లక్ష్యం,సంకల్పం మార్గం అంత్యోదయమని,ఆ దిశలోనే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సబ్‌కా సాత్,సబ్‌కా వికాస్,సబ్‌కా విశ్వాస్,సబ్‌కా ప్రయాస్ లక్ష్యంతో పనిచేస్తుందని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేసి,విజయాలు సాధించి నేడు విశ్వ గురువుగా అవతరించడానికి మార్గాలు ఏర్పాటు చేసుకుంటుందని అన్నారు.బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో దేశ భవిష్యత్తు మార్చడానికి ప్రయత్నం చేసిందన్నారు.ముఖ్యంగా మోడి ప్రభుత్వం దేశ సేవ,సుపరిపాలన,పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు.ఎన్నో దశాబ్దాల పాటు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయాల కోసం దేశ భవిష్యత్తును నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అందుకే 2014కు ముందు భారతదేశం,ఆ తర్వాత దేశం అనే విధంగా మోడీ ప్రభుత్వం కీలక సంస్కరణలు,చారిత్రక నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగుతుందన్నారు.370 ఆర్టికల్ రద్దు,త్రిపుల్ తలాక్,నోట్ల రద్దు, రామమందిర నిర్మాణం,జిఎస్టి,డిజిటల్ లావాదేవీలు,వన్ నేషన్ వన్ రేషన్ కార్డు,మేక్ ఇన్ ఇండియా,ఆత్మ నిర్భర భారత్,నూతన విద్యా విధానం, దేశ ప్రజలందరికీ ఉచిత కరోనా వ్యాక్సిన్,ఉచిత రేషన్




లాంటి అనేక సాహసోపేత నిర్ణయాలు దేశ ప్రగతికి బాటలు వేశాయన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు,రైతుల,మహిళల,యువకులు సంక్షేమ అభివృద్ధికి మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాల ద్వారా బిజెపి ప్రభుత్వం చేయూతనిస్తుందని తెలిపారు.ప్రధాని మోడి పాలనపై ప్రజలకు విశ్వసనీయత ఉందని తెలిపారు.దేశ హితం,శ్రేయస్సు,రక్షణ భద్రత కోసం అనునిత్యం ఆలోచన చేసే మోడీ ప్రభుత్వం విధానాలకు దేశ ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా దేశ భద్రత,రక్షణ విషయంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలతో భారత్ అత్యాధునిక ఆయుధ సంపత్తి కలిగి ఉందని,దీంతో రక్షణ పరంగా ప్రపంచంలోనే భారత్ ధీటైన శక్తిగా అవతరించిందన్నారు.ఈజ్‌ఆఫ్ లివింగ్ అనేది ప్రతి పౌరుని హక్కు,అందుకే ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడం బిజెపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన ఇతర వక్తలు,పార్టీ నేతలు పలు రాజకీయ,వివిధ అంశాలపై బిజెపి శ్రేణులకు మార్గనిర్దేశం చేశారు.